


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 253, పేజీలు - 09

గురువారం, డిసెంబర్ 21, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# తెలంగాణ అప్పు రూ. 6.71 లక్షల కోట్లు






- భారీగా పెరిగిన తెలంగాణ అప్పు
- రాష్ట్ర ఆవిర్భావం నుంచి 10 రెట్లు పెరిగిన అప్పు
- తొమ్మిదిన్నరేళ్లలో చేసిన అప్పు రూ. 5.99 లక్షల కోట్లు
- శ్వేతపత్రం విడుదల చేసిన డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శ్వేత పత్రం విడుదల చేశారు. ఎన్నో ఆశలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కన్న కలలన్నీ కలలుగానే మిగిలిపోయాయన్నారు. గత ప్రభుత్వం చేసిన భారీ అప్పులతో ప్రస్తుతం రోజువారీ ఖర్చులు కూడా లేని పరిస్థితులు తలెత్తాయన్నారు. తెలంగాణ ప్రజల ఆశలు, కోరికలు, కళలు నెరవేర్చాల్సిన భాధ్యత తమ ప్రభుత్వంపై ఉంటుందని చెప్పారు. పవిత్రమైన శాసన సభలో వాస్తవ పరిస్థితిని తెలియజేయాలని అనుకుంటున్నామన్నారు. పదేళ్లలో రాష్ట్రం దివాలా తీసిందన్నారు. ఇక నుంచి సహేతుకమైన పాలన అందించాలని కోరుకుంటున్నామన్నారు.తెలంగాణ బడ్జెట్‌కు వాస్తవ వ్యయానికి 20 శాతం అంతరం ఉందని చెప్పారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమ బడ్జెట్ అంచనాలకు వాస్తవ వ్యయాల మధ్య భారీ తేడా ఉందని శ్వేతపత్రంలో వెల్లడించారు. 2014- 15లో అప్పు 72,658 కోట్లు కాగా ప్రస్తుతం రూ.6,71,757 కోట్లకు అప్పు పెరిగిందన్నారు. అంటే బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో రాష్ట్ర అప్పు 5,99,099 లక్షల కోట్లకు పెరిగినట్లు చెప్పారు. పదేళ్లలో ఖర్చు చేసిన నిధులకు అనుగుణంగా ఆస్తులు సృష్టించబడలేదని ఆర్థిక పరిస్థితిపై విడుదల చేసిన బుక్‌లెట్‌లో వెల్లడించారు. రుణాలకు వడ్డీ చెల్లింపుల భారం, రెవెన్యూ రాబడిలో 34 శాతానికి పెరిగిందన్నారు. రెవెన్యూ రాబడిలో మరో 35 శాతం ఉద్యోగుల జీతాలు పెన్షన్లకు వెళ్లిందని దీంతో పేద వర్గాల సంక్షేమ కార్యక్రమాలకు ఆర్థిక వెసులుబాటు తగ్గిందని అన్నారు. రాష్ట్రం

6లో ▶

## శ్వేత పత్రం విడుదల చేయడంలో ఎలాంటి రాజకీయ కోణం లేదు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గత సర్కారును ఇబ్బందిపెట్టే యోచనలోనే రిపోర్టు తయారు చేశారంటూ ప్రతిపక్ష నేతలు చేసిన ఆరోపణలపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రంలోని గణాంకాలను కాగ్, ఆర్బీఐ ఇచ్చిన రిపోర్టుల నుంచి తీసుకున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వ్యయాల విషయంలో కాగ్ రిపోర్ట్ అప్పుల విషయంలో ఆర్బీఐ రిపోర్ట్‌ను తీసుకున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న అప్పులను సరైన ఉద్దేశంతోనే ఖర్చు చేసిందా లేదా..? అనేది కాగ్ చెబుతోందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఆదాయం, అవసరాలకు సంబంధించి ఆర్బీఐ సమాచారం ఇస్తుందన్నారు. శ్వేతపత్రం ఎవరినో నిందించడానికి పెట్టలేదని.. తమ ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయడంలో ఎలాంటి రాజకీయ కోణం లేదని క్లారిటీ ఇచ్చారు. తప్పును తప్పుగా చెప్పకపోతే తాము కూడా తప్పులో భాగస్వామ్యం అయినట్టేనని కుటుంబ సభ్యుడు చేసిన తప్పును తప్పు అని అంగీకరించాలని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఇన్నాళ్లు గొప్పగా చేశామని బీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పుకుంటుంది కాబట్టే అసలు విషయాలు ప్రజలకు చెప్పడానికే శ్వేతపత్రం రిలీజ్ చేశామని సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. దీన్ని ఎవరు వ్యక్తిగతంగా తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. నివేదికలో ఎవరిని కూడా నిందించలేదని, కించపర్చలేదని స్పష్టం చేశారు. ఈ వాస్తవాలు కొందరికి చేదుగా ఉండొచ్చు మరికొందరికి కళ్లు తెరిపించవచ్చని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీష్ రావు పక్క రాష్ట్రం అధికారితో శ్వేత పత్రం రాయించారు అంటున్నారంటూ.. మండిపడ్డారు. ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రం ఆర్థిక శాఖ కార్యదర్శి కూర్చొని రాసిందేనని క్లారిటీ ఇచ్చారు. ఈ శ్వేతపత్రంపై ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ అనుమానం వ్యక్తం చేశారని ఎవరికి ఎలాంటి అనుమానాలున్నా నివృత్తి చేసుకోవచ్చని సూచించారు. ప్రపంచంతో తెలంగాణ పోటీపడేలా చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# వచ్చేది టీడీపీ, జనసేన ప్రభుత్వం



## జగన్ కు వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తాం

విజయనగరం (ప్రశ్న న్యూస్) ఏపీలో వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడించి తెలుగుదేశం, జనసేన కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయని టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. సైకో పోవాలి, సైకిల్ రావాలని.. టీడీపీ, జనసైనికులు కలిసి పనిచేస్తే ఇది సాధ్యమన్నారు. విజయనగరంలో ఏర్పాటు చేసిన యువగళం నవశకం భారీ బహిరంగ సభలో పాల్గొన్న చంద్రబాబు మాట్లాడుతూ వైసీపీ పాలనపై, సీఎం జగన్ పై నిప్పులు చెరిగారు. జాబ్ క్యాలెండర్ అని మభ్యపెట్టిన జగన్ ఐదేళ్లే గడిచినా జాబ్ క్యాలెండర్ లేదు, జాబులు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం, జనసేన రాష్ట్ర ప్రజలకు, యువతకు

6లో ▶

## తెలంగాణ అప్పుల లెక్కలు శుద్ధ తప్పు



- ఏపీ రిటైర్డ్ అధికారితో తయారు చేయించారు
- వాస్తవాలు దాచిపెట్టారు
- శ్వేత పత్రాలు కావు, హామీలు ఎగవేసేందుకు

6లో ▶

## మార్చాల్సింది ఎమ్మెల్యేలను కాదు ముఖ్యమంత్రిని



విజయనగరం (ప్రశ్న న్యూస్) టీడీపీ, జనసేన మైత్రిని చాలా కాలం పాటు కాపాడుకోవాల్సి ఉందని జనసేనాని పవన్ కల్యాణ్ అన్నారు. యువగళం సభకు నన్ను ఆహ్వానించాలని ప్రతిపాదన వచ్చినప్పుడు 220రోజులు, 97 నియోజకవర్గాల్లో

6లో ▶

## కొత్త న్యాయ చట్టాలకు

# లోక్‌సభ ఆమోదం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** బ్రిటీష్ కాలం నాటి న్యాయ చట్టాలకు చరమ గీతం పాడుతూ తీసుకువచ్చిన 3 కొత్త క్రిమినల్ చట్టాల బిల్లులు లోక్‌సభలో ఆమోదం పొందాయి. ఇండియన్ పీనల్ కోడ్ – ఐపీసీ, క్రిమినల్ ప్రొసీజరల్ కోడ్ – సీఆర్‌పీసీ, సాక్ష్యాల చట్టం – ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ సర్కార్ తీసుకువచ్చిన 3 కొత్త న్యాయ చట్టాలు లోక్‌సభలో ఆమోదం పొందాయి. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య చట్టం పేరుతో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రవేశపెట్టిన బిల్లులకు లోక్‌సభ బుధవారం ఆమోదం తెలిపింది. ఈ 3 బిల్లులపై దిగువ సభలో చర్చ జరిగిన తర్వాత మూజువాణి ఓటుతో సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ బిల్లులపై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా బుధవారం లోక్‌సభలో

6లో ▶

## తెలంగాణలో

# 6 కరోనా కొత్త కేసులు

### - ఒకరు మృతి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో మళ్లీ కరోనా కేసులు వ్యాప్తి చెందుతున్నాయి. మంగళవారం నాలుగు పాజిటివ్ కేసులు నమోదవగా గడిచిన 24 గంటల్లో కొత్తగా 6 కొవిడ్ కేసులు నమోదయ్యాయి. దీంతో ఇప్పటి వరకు నమోదైన పాజిటివ్ కేసుల సంఖ్య 14కి చేరింది. ఇదిలా ఉంటే ఈ 24 గంటల్లో కొవిడ్ బారిన పడిన ఒకరు ప్రాణాలు వదిలారు. ఈమేరకు తెలంగాణ వైద్యారోగ్యశాఖ

6లో ▶

## క్రీడా అవార్డుల ప్రకటన



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** 2023 ఏడాదికి గానూ నేషనల్ స్పోర్ట్స్ అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దేశంలోనే క్రీడా రంగంలో అతిపెద్ద పురస్కారం అయిన ఖేల్‌రత్న అవార్డుకు ఇద్దరు బ్యాడ్మింటన్ క్రీడాకారులు

6లో ▶



# తాడేపల్లి తలుపులు బద్దలుకొడతాం

## - మూడునెలల్లో ప్రజాస్వామ్య పాలనన్న లోకేష్
## - జగన్‌కి జ్వరం గ్యారంటీ - పంచ్‌లతో వైసీపీని ఏకిపారేసిన లోకేశ్





**విజయనగరం (ప్రశ్న న్యూస్)** ఉద్యమాల గడ్డ ఉత్తరాంధ్ర, కొండంత అండ కోస్తాంధ్ర, రత్నాలసీమ రాయలసీమ, అందరి విశాఖ అందాల విశాఖ అంటూ నారా లోకేష్ యువగళం-నవశకం బహిరంగ సభలో ప్రసంగాన్ని ప్రారంభించారు. బొమ్మ బ్లాక్ బస్టర్ గురూ! ఏ బొమ్మ చూస్తే జగన్ దిమ్మ తిరిగి మైండ్ బ్లాంక్ అవుతుందో, ఏ బొమ్మ చూస్తే జగన్ కి జ్వరం వస్తుందో, ఏ బొమ్మ చూస్తే తాడేపల్లి ప్యాలస్ లో టివిలు పగులుతాయో ఆ బొమ్మ నేను మీకు చూపిస్తున్నా అంటూ లోకేష్ ఉత్సాహంగా ప్రసంగం చేశారు. విజనరీ చంద్రబాబు గారు, పవర్ ఫుల్ పవనన్న, మన సింహం బాలయ్య బొమ్మ అదుర్స్ కదూ అన్నారు. ఇది యువగళం ముగింపు సభ కాదు ఇది ఆరంభం. ఇది నవశకం అని నారా లోకేష్ తెలిపారు. యుద్ధం మొదలైందని, తాడేపల్లి ప్యాలస్ గోడలు బద్దలు కొడదామని లోకేష్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో పాదయాత్ర చేస్తే అది పోరాటమని,రాక్షసరాజ్యంలో పాదయాత్ర చెయ్యడం ఒక విప్లవమన్నారు. యువగళం పాదయాత్ర కుప్పంలో మొదలుపెట్టానని, 226 రోజులు, 97 నియోజకవర్గాలు, 2100 గ్రామాలు, 3132 కిలోమీటర్ల పాదయాత్ర చేశానని లోకేష్ తెలిపారు. యువగళాన్ని ఆపేందుకు జగన్ జిఓ.1 తీసుకొచ్చారని, ఆ రోజే దాన్ని ఎక్కడ పెట్టుకుంటావో పెట్టుకో తగ్గేదేలేదు అని చెప్పానన్నారు.తనది అన్న ఎన్టీఆర్ గారు ఇచ్చిన గొంతు అని, దీన్ని ఆపే మగాడు ఇంకా పుట్టలేదన్నారు. పోలీసుల్ని పంపినా యువగళం ఆగలేదని, వైసీపీ గూండాలను పంపినా పసుపు సైన్యాన్ని చూసి పారిపోయారని లోకేష్ తెలిపారు. బాంబులకే భయపడని బ్లడ్ మనది, బెదిరింపులకు భయపడతామా? భయం మా బయోడేటాలో లేదు బ్రదర్ అన్నారు.సాగనిస్తే పాదయాత్ర...అడ్డుకుంటే దండయాత్ర అని తొలిరోజే తాను చెప్పానన్నారు. జగన్ ది రాజారెడ్డి రాజ్యాంగం పొగరు అయితే.. మీ లోకేష్ ది అంబేద్కర్ గారి రాజ్యాంగం పౌరుషమన్నారు. ఒక పక్క యువగళం, మరో పక్క చంద్రబాబు భవిష్యత్తుకి గ్యారెంటీ, పవనన్నవారాహి యాత్ర తో జగన్ కి, ఫ్యాన్ కి ఉక్కపోత మొదలైందని లోకేష్ తెలిపారు. చంద్రబాబును చూస్తే జగన్ భయం, పవనన్నని చూస్తే జగన్ కి భయం, మీ లోకేష్ ని చూస్తే జగన్ కి భయం అన్నారు. అందుకే చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి 53 రోజులు బంధించారన్నారు. విజనరీ అంటే చంద్రబాబు, ప్రిజనరీ అంటే జగన్ ఇది ఫిక్స్ అని లోకేష్ తెలిపారు. జగన్ అరెస్ట్ అయితే రోజుకో స్కామ్ బయటపడిందన్నారు. చంద్రబాబు గారిని అరెస్ట్ చేస్తే 15 ఏళ్లు సీఎం గా ఆయన చేసిన అభివృద్ధి, సంక్షేమం బయటకు వచ్చిందన్నారు. 53 రోజులు నిజాన్ని బంధించారు. కానీ ఆఖరికి నిజమే గెలిచిందన్నారు. పవనన్న ఏపీకి వస్తుంటే వైసిపి పిరికి సన్నాసులు అడ్డుకుంటారని, ఆయన రావాలి అనుకున్న ఫ్లయిట్ క్యాన్సిల్ చేస్తారని గుర్తుచేశారు. పవనన్నని ఏపీ బోర్డర్ లో ఆపేస్తారన్నారు. ప్రజాస్వామ్యాన్ని నువ్వు దెబ్బతీసావ్ ప్రజాస్వామ్యం తిరగబడి దెబ్బకొడితే ఎలా ఉంటుందో నువ్వు త్వరలోనే చూస్తావ్ అని జగన్ ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.జగన్ పేదలకు - పెత్తందారులకు మధ్య యుద్ధం అంటున్నారని, లక్ష కోట్లు దోచిన వాడు, లక్ష రూపాయల చెప్పులు వేసుకునే వాడు, వెయ్యి రూపాయల వాటర్ బాటిల్ తాగేవాడు పేదవాడా? అని లోకేష్ ప్రశ్నించారు. జరగబోయేది జగన్ అహంకారానికి - ప్రజల ఆత్మగౌరవానికి మధ్య యుద్ధమన్నారు. జగన్ అహంకారాన్ని 151 అడుగుల గొయ్యి తీసి పాతిపెడతానన్నారు. జగన్ ఒక అప్పుల అప్పారావు, ఎన్నికల ముందు ఒక్క ఛాన్స్ అని ముద్దులు పెట్టాడని, అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రాన్ని నాశనం చేసాడన్నారు. జగన్ ఐపీఎల్ టీము పెడతామంటున్నారని, దీనికి కోడికత్తి వారియర్స్ అని పేరు పెడితే బాగుంటుందని లోకేష్ సూచించారు.సీనియర్ బ్యాట్స్ మెన్ అవినాష్ రెడ్డి, బెట్టింగ్ స్టార్ అనిల్, అరగంట స్టార్ అంబటి, గంట స్టార్ అవంతి, ఆల్ రౌండర్ గోరంట్ల మాధవ్, రీల్ స్టార్ భరత్, బూతుల స్టార్ కొడాలి నాని, పించ్ హిట్టర్ బియ్యం మధు.అబ్బో మామూలు టీము కాదన్నారు. పాదయాత్ర తనకు ఎన్నో పాఠాలు నేర్పిందని, నాయకుడు ఎంత బాధ్యతగా ఉండాలో తెలుసుకున్నానన్నారు.చివరిగా పవనన్న పవర్ ఫుల్ డైలాగ్ కూడా చెప్పాలి కదా హలో ఏపీ... బై బై వైసిపి. హలో ఏపీ... బై బై వైసీపీ అని ముగించారు.

# డీహెచ్ శ్రీనివాస రావుకు రేవంత్ సర్కార్ ఝలక్

## - డాక్టర్లు కన్నీటిపర్యంతం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో బదిలీల పర్వం కొనసాగుతోంది. ఇప్పటికే పలువురు ఐఏఎస్, ఐపీఎస్‌లకు రేవంత్ సర్కార్ స్థానచలనం కల్పించగా తాజాగా డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్?గా డాక్టర్ శ్రీనివాస రావును రిలీవ్ చేసింది. ఆయన స్థానంలో డాక్టర్ రవీంద్ర నాయక్ ను నియమిస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేసింది. మరోవైపు.. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌గా డాక్టర్ రమేశ్ రెడ్డి స్థానంలో త్రివేణిని నియమించింది. డీహెచ్ శ్రీనివాస్‌ను రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ కావటంతో వెంటనే ఆయన విధుల నుంచి తప్పుకున్నారు. అదే సమయంలో రవీంద్ర నాయక్ కూడా దగ్గరుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో శ్రీనివాసరావు కార్యాలయం నుంచి వెళ్తుండగా కొందరు డాక్టర్లు కన్నీటి పర్యంతమయ్యారు. కార్యాలయంలో పని చేసిన ఉద్యోగులు, సిబ్బంది శ్రీనివాస్ రావును హత్తుకుని కన్నీటిపర్యంతమయ్యారు. శ్రీనివాస రావుతో కలిసి ఫొటోలు తీసుకున్నారు.అయితే కరోనా సమయంలో డీహెచ్‌గా గడల శ్రీనివాసరావు సమర్థవంతంగా పని చేసినట్టు పలువురు అభిప్రాయపడ్డారు. అయితే శ్రీనివాస రావు గత ప్రభుత్వంతో సన్నిహితంగా మెలిగారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. కొత్తగూడెం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ కూడా చేయబోతున్నానని కేసీఆర్ తనకు టికెట్ ఇస్తారని చివరి వరకు శ్రీనివాస రావు ఆశలు పెట్టుకున్నారు. ఈ క్రమంలోనే నియోజకవర్గం వ్యాప్తంగా పర్యటించి సభలు నిర్వహించారు. తాను నిర్వహించే ట్రస్ట్ పేరుతో సమాజిక కార్యక్రమాలు కూడా చేశారు. చివరికి సిట్టింగ్ ఎమ్మెల్యేక టికెట్ ఇవ్వటంతో శ్రీనివాస రావు సైలెంట్ అయిపోయారు. అప్పటికే శ్రీనివాస్ రావు వైఖరిపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. కాగా ఇప్పుడు రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పడటంతో ప్రక్షాళనలో భాగంగా శ్రీనివాస రావుకు స్థాన చలనం కలిగింది.మరోవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆయా శాఖల్లో ప్రక్షాళన పర్వం కొనసాగుతూనే ఉంది. భారీగా ఐపీఎస్, ఐఏఎస్‌ల బదిలీలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా 20 మంది ఐపీఎస్‌లను రేవంత్ సర్కార్ బదిలీ చేసింది.

# మహాలక్ష్మి-ఉచిత బస్సు పథకానికి అనూహ్య స్పందన


## - 11 రోజుల్లో 3 కోట్ల మంది మహిళల ప్రయాణం
## - ప్రయాణికుల్లో 62 శాతం మహిళలే - త్వరలో 2050 కొత్త బస్సులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం' పథకానికి మహిళా ప్రయాణికుల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. ఈ పథకం అమల్లోకి వచ్చిన 11 రోజుల్లోనే రికార్డుస్థాయిలో 3 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ప్రతి రోజూ సగటున 30 లక్షల మంది మహిళలు రాకపోకలు సాగిస్తున్నారు. పురుషులతో కలుపుకుంటే మొత్తంగా ప్రతి రోజూ 51 లక్షల మందిని సురక్షితంగా సంస్థ గమ్యస్థానాలకు చేర్చుతోంది. ప్రయాణికుల్లో 62 శాతం మంది మహిళలే ఉంటున్నారు. మహిళల ఉచిత ప్రయాణ స్కీం ఫలితంగా సంస్థ ఆక్యుపెన్సీ రేషియో(ఓఆర్) గణనీయంగా పెరిగింది. గతంలో 69 శాతం ఓఆర్ ఉండగా ప్రస్తుతం అది 88 శాతానికి పెరిగింది. ఈ నెల 16వ తేదిన 17 డిపోలు, 17వ తేదిన 20 డిపోలు, 18వ తేదిన 45 డిపోల్లో 100 శాతానికి పైగా ఓఆర్ నమోదయింది. గత మూడు రోజుల్లో యాదగిరిగుట్ట, వేములవాడ, దుబ్బాక, గజ్వేల్-ప్రజ్ఞాపూర్, హుజురాబాద్, మేడ్చల్, ముషీరాబాద్, మియాపూర్-2, జీడిమెట్ల, కుషాయిగూడ డిపోలు 100 శాతం ఓఆర్ సాధించాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 9 వ తేది నుంచి 'మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం' పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ఈ స్కీంను టీఎస్ఆర్టీసీ అమలు చేస్తోంది. సమర్థవంతంగా ఈ స్కీమ్ ను అమలు చేసేందుకు ఈ నెల 15 నుంచి జీరో టికెట్లను మహిళలకు జారీ చేస్తోంది. ఈ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య అమలు తీరుపై క్షేత్రస్థాయి అధికారులతో సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ వర్చువల్ గా సమావేశం నిర్వహించారు. దాదాపు 30 డిపోలకు చెందిన డ్రైవర్లు, కండక్టర్లతో స్వయంగా మాట్లాడారు. ఈ స్కీం అమలవుతున్న తీరు, వారికి తలెత్తుతున్న ఇబ్బందులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బందికి, ప్రయాణికులకు పలు సూచనలు చేశారు.

### ఒరిజనల్ గుర్తింపు కార్డు తప్పనిసరి..

"ఉచిత బస్ ప్రయాణ సౌకర్యానికి మంచి స్పందన వస్తోంది. ఈ పథకాన్ని మహిళలు, బాలికలు, విద్యార్థినులు, థర్డ్ జెండర్లు పెద్ద ఎత్తున ఉపయోగించుకుంటున్నారు. కొందరు మహిళలు తమ ప్రయాణ సమయంలో గుర్తింపు కార్డులు తీసుకురావడం లేదని సంస్థ దృష్టికి వచ్చింది. గుర్తింపు కార్డుల ఫొటో కాపీలను తెస్తున్నారని, స్మార్ట్ ఫోన్ లలో సాఫ్ట్ కాపీలు చూపిస్తున్నారని తెలిసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఒరిజినల్ ఆధార్, ఓటర్, డ్రైవింగ్, తదితర గుర్తింపు కార్డులను చూపించి జీరో టికెట్లను తీసుకోవాలని మహిళలను కోరుతున్నాం. ఫొటో కాపీలలు స్మార్ట్ ఫోన్లలో చూపిస్తే ఉచిత ప్రయాణానికి అనుమతి ఉండదు. గుర్తింపు కార్డుల్లోనూ ఫొటోలు స్పష్టంగా కనిపించాలి. చాలా మంది ఆధార్ కార్డుల్లో చిన్నతనం నాటి ఫొటోలు ఉన్నాయి. వాటిని అప్ డేట్ చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.



ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి చెందిన మహిళలకే ఈ స్కీమ్ వర్తిస్తుంది. ఇతర రాష్ట్రాల మహిళలు విధిగా చార్జీలు చెల్లించి టికెట్ తీసుకోవాలి." అని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ స్పష్టం చేశారు. అతి తక్కువ టైంలోనే ఈ స్కీంను అర్థం చేసుకుని చాలా చిత్తశుద్ధితో సమర్థవంతంగా ఈ స్కీంను విజయవంతంగా అమలు చేస్తోన్న టీఎస్ఆర్టీసీ సిబ్బందిని ప్రశంసించారు. ఓపిక, సహనంతో విధులు నిర్వర్తిస్తూ మర్యాదపూర్వకంగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చుతున్న సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. జీరో టికెట్ల విషయంలో కొందరు మహిళలు నిర్లక్ష్యంగా ఉండొద్దని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా టికెట్ తీసుకోవాలని కోరారు. జీరో టికెట్ ను జారీ చేస్తేనే ఆ చార్జీని టీఎస్ఆర్టీసీకి ప్రభుత్వం రీయంబర్స్ చేస్తుందని స్పష్టం చేశారు.

ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే రూట్ బస్సుల్లో కొందరు ప్రమాదకర రీతిలో ప్రయాణం చేస్తున్నట్లు సంస్థ దృష్టికి వచ్చినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా చివరి ట్రిప్పు బస్సుల్లో ఫుట్ బోర్డు ప్రయాణంతో పాటు వెనుక లాడర్ పైన ఎక్కి ప్రయాణిస్తున్నారని చెప్పారు. ప్రాణాలను పణంగా పెట్టి ఇలా ప్రయాణించడం సరికాదని, రద్దీ సమయాల్లో తమ సిబ్బందికి సహకరించాలని ప్రయాణికులను కోరారు.

### త్వరలో 2050 కొత్త బస్సులు

ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని టీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. అందులో భాగంగానే నాలుగైదు నెలల్లో దాదాపు 2050 కొత్త బస్సులు అందుబాటులోకి వచ్చే ప్లాన్ చేస్తున్నాం. అందులో 1050 డీజిల్, 1000 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. విడతల వారీగా ఆ బస్సులు వాడకంలోకి వస్తాయి." అని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు.

# హరీశ్ వర్సెస్ కోమటిరెడ్డి బ్రదర్స్

## - అసెంబ్లీ సాక్షిగా హరీశ్ రావుకు స్ట్రాంగ్ వార్నింగ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ సర్కార్ ప్రవేశపెట్టిన శ్వేతపత్రంపై వాడీవేడీగా చర్చ నడిచింది. అయితే.. 2014- 15లో అప్పు 72,658 కోట్లు కాగా.. ప్రస్తుతం రూ.6,71,757 కోట్లకు అప్పు పెరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసింది. బీఆర్ఎస్ పార్టీ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో రాష్ట్ర అప్పు 5,99,099 లక్షల కోట్లకు పెరిగినట్లు పేర్కొంది. ఈ శ్వేతపత్రంపై స్పందించిన మాజీ ఆర్థిక మంత్రి హరీశ్ రావు తప్పుల తడకగా అభివర్ణించారు. గత ప్రభుత్వాలను ఇబ్బంది పెట్టాలనే ధోరణి కనపిస్తోందంటూ మండిపడ్డారు. శ్వేతపత్రంలోని వివరాలన్ని శుద్ధతప్పుగా కొట్టిపారేశారు. కాగా హరీశ్ రావు వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందించారు. ఈ క్రమంలోనే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ హరీశ్ రావు వ్యాఖ్యలను ఖండించారు. ఈ నేపథ్యంలోనే తనపై వ్యక్తిగతంగా చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక కామెంట్లు చేశారు. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడే సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అడ్డుపడ్డారు. ఈ క్రమంలోనే "నువ్వు ఎంత అరిచినా నీకు మంత్రి పదవి దక్కదులే" అంటూ హరీశ్ రావు కామెంట్ చేశారు. అయితే అదే విషయాన్ని ఈరోజు ప్రస్తావించిన కోమటిరెడ్డి "హరీశ్ రావుకు మేనమామ కేసీఆర్ పోలికలు వచ్చాయని అబద్ధాలను నిజాలుగా చెప్పటం అలవాటైందంటూ పేర్కొన్నారు. అక్కడితో ఆగకుండా నువ్వు ఎంత కష్టపడినా సీఎం కాలేవని కేసీఆర్ తర్వాత కేటీఆరేనని వాళ్లు నిన్ను పూర్తిగా వాడుకుని వదిలేస్తారు." అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సభలో కాసేపు గందరగోళం చెలరేగింది.

దీనిపై స్పందించిన హరీశ్ రావు తనకు మైక్ ఇవ్వాలని డిమాండ్ చేయగా స్పీకర్ అవకాశమిచ్చారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్ష పదవిని 50 వేల కోట్లు పెట్టి కొనుక్కున్నాడంటూ గతంలో స్వయంగా కోమటిరెడ్డి బ్రదర్సే చెప్పుకొచ్చారని ఆరోపించారు. దీంతో సభలో మరోసారి కాంగ్రెస్ సభ్యులంతా విరుచుకుపడ్డారు. హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలంటూ డిమాండ్ చేశారు.ఈ క్రమంలో మాట్లాడిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హరీశ్ రావుకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. తమ ప్రభుత్వం చేసిన పనులు చెప్పుకోవాలని ఎన్ని ఇండ్లు కట్టించారు ఏం అభివృద్ధి చేశారో చెప్పుకోవాలి తప్ప ఎప్పుడో జరిగిందని గురించి సభలో మాట్లాడటం సరికాదని స్పష్టం చేశారు. తమ పార్టీలో అంతర్గతంగా ఎన్నో జరిగాయని అవన్ని సర్దుకున్నాయని తమది నేషనల్ పార్టీ అని ఎన్ని పరిణామాలు జరిగినా అధిష్ఠానం చెప్పినట్టుగా నడుచుకుంటామని స్పష్టం చేశారు. తాను కూడా మాట్లాడాలంటే బావబామ్మరుదుల (హరీశ్ రావు, కేటీఆర్) మధ్య ఎన్ని కొట్లాటలు జరుగుతున్నాయో చెప్తానంటూ హెచ్చరించారు. తాను సీరియస్‌గా వార్నింగ్ ఇస్తున్నానని ఈ విషయాన్ని మరోసారి ప్రస్తావించొద్దని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గట్టిగానే హెచ్చరించారు. అయితే హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలపై స్పందించిన స్పీకర్ వాటిని ఉపసంహరించుకోవాలని కోరారు. అయితే కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకుంటే తాను కూడా సిద్ధమని చెప్పారు. ఎవరూ విత్ డ్రా చేసుకోకపోవటంతో స్పీకరే హరీశ్ రావు వ్యాఖ్యలను రికార్డు నుంచి తొలిగిస్తున్నట్టు ప్రకటించారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు మంథనిలో విద్యార్థులకు షూ పరీక్ష ప్యాడ్ల బహుకరణ.



మంథని( ప్రశ్న న్యూస్) ఎన్ఆర్ఐ పిన్నింటి శ్రావణ్ రెడ్డి అమన్దీప్ రెడ్డి దుర్గా నగర్ గోదావరిఖని గారి కుమార్తె చిరంజీవి రవీందర్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా జిల్లా పరిషత్



ఉన్నత పాఠశాల బాలురు మంథని లో హెడ్మాస్టర్ శ్రీనివాసు గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 6 నుండి 9వ తరగతి చదువుతున్న బాలబాలికలకు రూపాయలు రూ. 50,000 విలువగల ఒక జత షూ తో పాటుగా రెండు జతల సాక్షులు బహుకరించడం జరిగింది. పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడులతోపాటు పెన్నులు బహూకరించడం జరిగింది. ఇట్టి బహుకరణ కార్యక్రమంలో శ్రీమతి శ్రీ పిన్నింటి రవీందర్ రెడ్డి సరళ శ్రీనివాస్ రెడ్డి శారద దంపతుల చేతులమీదుగా బహూకరించడం జరిగింది. దాతలు మాట్లాడుతూ విద్యార్థులు ప్రయోజకులై మీరు కూడా తమ వంతు సహాయ సహకారాలు చదువుకున్న పాఠశాలకు మన పరిసర ప్రాంతాలకు తగినంత సహాయం చేయాలని కోరినారు. ఈ పాఠశాలకు ఇకమీదట ఏ విధమైన విద్యార్థులకు సంబంధించిన అవసరాలు ఉన్నట్లయితే ఎప్పుడూ మీకు సహాయం చేయడానికి మేము ముందు ఉంటామని తెలియజేశారు. పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్ద మనసుతో పాఠశాల విద్యార్థులకు షూ ప్యాట్స్ బహుకరించినందుకు వారికి పాఠశాల తరపున ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి ఎస్ఎంసి కమిటీ సభ్యులు , ఉపాధ్యాయ బృందం ఎం రవికుమార్, డాక్టర్ రవిదొమ్మటి, శ్రీనివాస్ ,రాజిరెడ్డి, మహేందర్, సంపత్, శారద, వినీత ఉమా సుందరి వీరేష్ గార్లు పాల్గొన్నారు

## నూతన గ్రామపంచాయతీ భవనం పనులను పరిశీలించిన ఏఈ



మంథని( ప్రశ్న న్యూస్ ) మండలంలోని లొంక కేసారం గ్రామంలో సర్పంచ్ ఎండి మంజూరు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనాన్ని స్లాబు వేసిన సందర్భంగా బుధవారం రోజు ఏఈ రవికుమార్ పరిశీలించారు.వారి వెంట సర్పంచ్ ఎండి. మంజూర్,ఉప సర్పంచ్ ఓదెలు. వార్డు సభ్యులుగ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ



మంథని( ప్రశ్న న్యూస్ ) అడవి శ్రీరాంపూర్ లో పునగుర్తి మధునయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించిన, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ. వారి వెంట అకోజు అశోక్. బైరి రాజు. అడవి శ్రీరాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు వీరగోని అంజి గౌడ్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్. తోడేటి శశి కుమార్. తదితరులు పాల్గొన్నారు

## ఎల్ వో సి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు





మంథని( ప్రశ్న న్యూస్) నియోజకవర్గం లోని మంథని మండలం అడవిసోమనపల్లి గ్రామానికి చెందిన సుధారి రామక్కకి మోకాలికి సంబంధించి నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త%శీ% వీరికి 1లక్ష ఎల్ వో సి మంజూరు చేయించి ఆస్పత్రి సహాయకులకు బుధవారం రోజు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది

## ఆటో డ్రైవర్లుకు ఉపాధి అవకాశాలు కల్పించాలి.

**- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు.**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) ఆటో నే ఉపాధిగా నముకొని కుటుంబాలను పోషిస్తున్న ఆటో కార్మికుల ప్రతుకులు ఇబ్బందికరంగా మారాయని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. బుదవారం నర్సాపూర్ పటణంలో సుమారు 100 ఆటోలోతో బారి ర్యాలీ సీఐటీయూ అధ్వర్యంలో నిర్వహించి, నర్సాపూర్ చౌరస్తాలో ఆటోలోతో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో అనేక మంది ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోతున్నారని ఆయన అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లను గుర్తించి వారి యొక్క సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అనేక మంది ఆటో డ్రైవర్లు ఆటోని ఉపాధిగా నడిపిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పెద్ద ఎత్తున సిఐటి ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, నాగభూషణం, రాజు,భిక్షపతి, కుమార్, లక్ష్మణ గౌడ్, ఖదీర్, సత్యనారాయణ,నందు, రాములు, మహేష్,మునిర్,రమగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అందోలు నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) అందోలు ప్రెస్ క్లబ్ ఎన్నికలు సీనియర్ పాత్రికేయులు వెంకట్ రెడ్డి, రాజశేఖర్ కులకర్ణి, అంబిలిగే రాజేందర్, యాదగిరి, గాజుల పవన్ ఆధ్వర్యంలోబుధవారం జోగిపేట శివారులోని ఓ ఫార్మ్ హౌస్ లో ఏకగ్రీవంగా నిర్వహించారుఅధ్యక్షులుగా పెరిక ఆనంద్ వర్ధన్, ప్రధాన కార్యదర్శిగా జంగం శ్రీనివాస్, కోశాధికారిగా గొర్లకాడి కుమార్, గౌరాధ్యక్షుడుగా కాలాలి కుమార్ గౌడ్, అసోసియేట్ అధ్యక్షుడుగా అల్లె మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారువీరితో పాటు ఉపాధ్యక్షులుగా డాకూరి రాజేష్, అర్షద్ సహాయ కార్యదర్శులుదానంపల్లి సత్యం, అనిల్ చారి, నర్సింలు, పతంగి అశోక్, ప్రచార కార్యదర్శిగా ఎలగోరి శివకుమార్ సంయుక్త కార్యదర్శులు న్యాగరి రాజు, మక్సూద్, ఉల్వల రాజు, కాశినాథ్ తో పాటు మరో పది మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారుఈసందర్భంగా. నూతన అధ్యక్షుడు ఆనంద్ వర్ధన్ మాట్లాడుతూ. పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసక్మ తమ నూతన కార్యవర్గం పనిచేస్తుందన్నారు. ఇప్పటికే ప్రధాన సమస్య అయిన జర్నలిస్తులకు ఇంటి స్థలాల విషయాన్ని మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ కి తీసుకెళ్ళామని, వారు సానుకూలంగా స్పందించారన్నారు.వీటితో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి కూడా అందరం సమిష్టిగా కృషిచేస్తామన్నారు.తమ ప్రెస్ క్లబ్ లో ప్రజాస్వామ్యం బద్ధంగా నిర్ణయాలు తీసుకుంటాము తప్ప, ఏ ఒక్కరి స్వంత ప్రయోజనాల కోసమో కాదని స్పష్టం చేశారు.

## పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేయాలి

**రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్**




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్ జాబితా తయారీ తో పాటు ఎన్నికల పకడ్బందీ నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. జిల్లా కలెక్టర్లు, ఆర్డీవోలతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వీడియో కాన్ఫరెన్స్ ను హైదరాబాద్ సి ఈ ఓ కార్యాలయము నుండి నిర్వహించారు. మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వేంకటేశ్వర్లు, డి ఆర్ ఓ పద్మశ్రీ , మెదక్ ఆర్డీఓ రాజేశ్వర్,నర్సాపూర్ ఆర్డీఓ శ్రీనివాస్ హాజరైనారు ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, మరి కొద్ది రోజుల్లో పార్లమెంటు ఎన్నికలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్లమెంటు ఎన్నికలకు ఓటర్ల జాబితా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. 2024 జనవరి 1 వ తేదీ నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న వారందరు ఓటరుగా పేరు నమోదు చేసుకునేలా విస్తృత చర్యలు చేపట్టాలని అన్నారు. జాబితాలో తప్పులు లేకుండా చూడాలన్నారు. 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అయ్యే విధంగా చూడాలన్నారు. ఇందు కోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, మార్పులు చేర్పులు చిరునామా మారిన వారు చేసుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారుఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగ సూపరింటెంట్ హర్దీప్ సింగ్, మెదక్ తహసీల్దార్ శ్రీనివాస్ లు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారిక ఆహ్వానాలలో నిబంధనలు పాటించాలి

**జెడ్పీ సీఈవో శైలేష్ .**

మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) ప్రభుత్వ అధికారిక ఆహ్వానాలలో నిబంధనలు పాటించాలని జెడ్పీ సీఈవో శైలేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు , ప్రభుత్వం చే నామినేట్ చేయబడిన ,వివిధ కార్పొరేషన్ సంస్థల అధ్యక్షులు , ఛైర్మన్ ల పదవి కాలం ప్రభుత్వం రద్దు చేసినందున , సమాచారం/ ఆహ్వానాల ను పంపుట / నిలుపుదల చేయాలనే ప్రభుత్వ నిబంధనలమేరకు, మండల ప్రజా పరిషత్ అధికారులకు జెడ్పీ సీఈవో శైలేష్ ఆదేశాలను జారీచేశారు. ప్రభుత్వ కార్యక్రమాలలో, ప్రభుత్వ ఆదేశాలమేరకు ప్రోటోకాల్ పాటించి , సమాచారం / ఆహ్వానాలు పంపాలని మండల ప్రజా పరిషత్ , పంచాయత్ రాజ్ సంబంధిత అధికారులకు జెడ్పీ సీఈవో సూచించారు . వివిధ కార్పొరేషన్ సంస్థల అధ్యక్షులు , ఛైర్మన్ ల పదవి కాలం ప్రభుత్వం రద్దు చేసినందున, గౌరవ అధ్యక్షులు , ఛైర్మన్ లకు సమాచారం , ఆహ్వనలను పంపించుట లో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం , ప్రోటోకాల్ పద్దతి పాటించాలని , ఈ విషయాన్ని మెదక్ జిల్లా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఈ సూచనను తప్పక పాటించాలని అధికారులను ఆదేశించారు. ఆదేశాలు ఉల్లంఘనకు తెలంగాణ సివిల్ సర్వీసెస్ సీసీఏ రూల్స్ ప్రకారం , అధికారులు బాధ్యత వహించాలని ఒక ప్రకటన లో తెలిపారు .

## స్థానికులకే సింగరేణిలో ఉద్యోగాలు

**ఫలించిన వివేక్ వెంకటస్వామి కృషి**



మంచిర్యాల (ప్రశ్న న్యూస్) ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సింగరేణిలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని పట్టుపట్టి విజయం సాధించిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఎన్నికలు అయిపోయిన 15 రోజుల్లోనే మన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సీఎం రేవంత్ రెడ్డిని కలిసి సింగరేణిలో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని కోరడం జరిగింది. దానికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి వివేక్ వెంకటస్వామి ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరిగింది.

## సహస్ర హైస్కూల్‌లో సైన్స్ అండ్ మ్యాథ్స్ ఎగ్జిబిషన్



కుత్బుల్లాపూర్ (ప్రశ్న న్యూస్) 125 గాజుల రామారం డివిజన్ పరిధిలోని కైసర్ నగర్‌లో గల సహస్ర స్మార్ట్ హైస్కూల్‌లో బుధవారం విద్యార్థులచే సైన్స్ అండ్ మ్యాథ్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సహస్ర స్మార్ట్ హై స్కూల్ కరెస్పాండెంట్ జీఎస్ రాజు, ప్రిన్సిపల్ రజనీకుమారిల ఆధ్వర్యంలో సైన్స్ అండ్ మ్యాథ్స్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల సృజనాత్మక ప్రాజెక్టులు అందరిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఆర్ఎస్ఎంఏ మేడ్చల్, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, శ్రీనివాస చారి, ట్రెజరర్ శ్రీకాంత్, వార్డు సభ్యులు మసూద్, అజయ్ గుప్తాలు విచ్చేశారు. వార్డుమెంబర్ మసూద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి సైన్స్ అండ్ మ్యాథ్స్ ఎగ్జిబిషన్‌లు ఎంతగానో ఉపయోగపడుతాయని, విద్యార్థులకు విద్యతో పాటు ఇలాంటి కార్యక్రమాలతో ప్రావీణ్యం పొందడం వారి భవిష్యత్‌కు ఎంతో అవసరమని, అందుకు ప్రోత్సహిస్తూ సహకరించిన సహస్ర హైస్కూల్ పాఠశాల మేనేజ్‌మెంట్‌ను మసూద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో తౌసిఫ్ క్వాద్రీ, టీఆర్ఎస్ఎంఏ కార్యవర్గ సభ్యులు, పాఠశాల అధ్యాపకులు, నాలుగు పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇఎన్ టీయూసీ రాష్ట్ర కార్యదర్శి గ కె మాధవి నియామకం



హైదరాబాద్( ప్రశ్న న్యూస్) ఇఎన్ టీ యూసీ ఆర్టీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి గ మియాపూర్ 2 డిపో కి చెందిన కె మాధవి కండక్టర్ నియమితులయ్యారు.తనను ఈ పదవి లో నియమించినందుకు ఇఎన్ టీయూసీ జాతీయ అధ్యక్షులు సంజీవ రెడ్డి, ఆర్టీసీ విభాగం రాష్ట్ర విభాగం ప్రధాన కార్యదర్శి కె. రాజి రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## సేవ హృదయాన్ని చాటుకున్న పీ అండ్ జీ సంస్థ

**60000 వేల రూపాయల క్రీడా సామగ్రి పంపిణీ**



నందిగామ( ప్రశ్న న్యూస్) కొత్తూరు మండలం ఇన్ముల్నార్వా గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీ అండ్ జీ సంస్థ గత చాలా సంవత్సరాల నుండి వివిధ సేవ కార్యక్రమాల ద్వారా పాఠశాల విద్యార్థులకు బోధనకు మరి క్రీడలకు సంబందించిన సామగ్రి పంపిణీ చేస్తున్నారు.పాఠశాలకు కావాల్సిన అదనపు తరగతి భవనాన్ని కూడా నిర్మించడం జరిగింది.అందులో పనిచేసే ఉద్యోగులు స్థానిక ఇన్ముల్నార్వా పాఠశాలకు తమ సొంత డబ్బులతో ఏదైనా సహాయం చేయాలనే తపనతో విద్యార్థులకు బుధవారం (20/12/23) రోజున తమ సహా ఉద్యోగులతో కలిసి దాదాపు 60000 వేల రూపాయల విలువ గల క్రీడా సామగ్రి అలాగే క్వశ్చన్ బ్యాంక్ లు పిల్లలకు ఇచ్చారు.మరి ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన పీ అండ్ జీ ఉద్యోగులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు ,స్థానిక పాఠశాల విద్యకమిటి ఛైర్మెన్, మాజిక్ బస్ సంస్థ సిబ్బంది, అలాగే నాట్కో ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.

# రోడ్ల పై వెలుస్తున్న అక్రమ దుకాణాలు
# అధికారులకు కనబడటం లేదా.?

- రామ్ రెడ్డి నగర్ నుండి నాగోల్ మెట్రో స్టేషన్ వరకు రోడ్ల పై అక్రమ నిర్మాణాలు
- రోడ్డుకు ఇరువైపులా అనుమతులు లేకుండా దుకాణాలు, ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యులు.?
- ప్రజా ప్రతినిధుల అండదండలు ఉంటే అక్రమ షెడ్లు, దుకాణాలు, ఏర్పాటు చేసుకోవచ్చా.?
- ఉప్పల్ సర్కిల్ మున్సిపల్ అధికారులకు రోడ్లపై అక్రమంగా వెలుస్తున్న దుకాణాలు కనపడుటలేదా.?








హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అంబర్ పేట డివిజన్ అలీ కేఫ్ చౌరస్తా నుండి నాగోల్ మెట్రో స్టేషన్ వరకు 120 ఫీట్ల రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టిన సందర్భంగా ట్రాఫిక్కు, ప్రజలకు ఎలాంటి అంతరాయం జరగకుండా అలీ కేఫ్ నుండి నాగోల్ వరకు రోడ్డు పనులను చేపట్టినారు. ఇప్పుడు ఆ రోడ్ల పై ఎక్కడ చూసినా జనాలే కనపడుతున్నారు. అక్రమంగా షెడ్ల నిర్మాణాలు, రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఈ ప్రాంతంలో బార్, వైన్ షాపు, టీ స్టాల్ లు, పాన్ డబ్బాలు, చిన్న చితక దుకాణాలు రాజకీయ నాయకుల అండదండలతో ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు చేసుకుంటున్నారని 120 ఫీట్ల రోడ్డును ఆనుకొని ఇలాంటి వ్యాపారాలు చేసుకుంటే ప్రమాదాలు జరిగితే బాధ్యులు అధికారుల లేక రాజకీయ నాయకుల అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

స్థానికంగా రాజకీయ నాయకులు అధికంగా ఉండే ఈ ప్రాంతంలో ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్క రాజకీయ నాయకుడు అండదండలు ఉండడంతో ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు అనుమతులు లేకుండా రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు సాగిస్తున్నారు. ఉప్పల్ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని, కాలేజీలకు, స్కూళ్లకు, ఉద్యోగాలకు, వెళ్లి వచ్చే మహిళలకు ఇబ్బందిగా ఉందని సాయంత్రం వేళలో పోకిరిల బెడద ఎక్కువగా ఉన్నదని, ఆ ప్రాంతంలో కరెంటు స్తంభాలు లేక చీకటి మయంగా ఉంటుందని, ఆ ప్రాంతం నుంచి నడుచుకుంటూ రావాలంటే ఇబ్బందిగా ఉందని అనుమతులు లేకుండా రోడ్లపై ఇష్టానుసారంగా దుకాణాలు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు సాగిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఈ నిర్మాణాలు ఈ దుకాణాలు కనబడుట లేవా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఉదయం సాయంత్రం వేళలో ఆ రోడ్డుపై ట్రాఫిక్ అధికంగా ఉంటుందని 120 ఫీట్ల రోడ్డు ప్రక్కన దుకాణాలు ఏర్పాటు చేసుకొని ఇష్టానుసారంగా రోడ్ల పై పార్కింగ్ చేస్తున్నారని ట్రాఫిక్ పోలీసులు ఈ ప్రాంతంలోకి రారని, ఇష్టానుసారంగా రోడ్ల పై బండ్లను ఆపి వచ్చిపోయే వారి పై అసభ్యంగా ప్రవర్తిస్తున్న పోకిరిలను స్థానికులు మందలించిన ఎవరి మాట వినరని పోలీసులు వచ్చేసరికి అక్కడి నుండి అందరూ వెళ్లిపోవడం జరుగుతుందని ఆ ప్రాంతంలో సాయంత్రం వేళలో పోలీస్ గస్తీని ఏర్పాటు చేసి రోడ్లపై అక్రమంగా బండ్ల పార్కింగ్ చేసిన, పోకిరిల పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఉప్పల్ మున్సిపల్ అధికారులు తక్షణమే అనుమతి లేకుండా రోడ్ల పై ఏర్పాటు చేసిన దుకాణాల పై చర్యలు తీసుకోవాలని స్థానికంగా ఉండే మహిళలకు ఇబ్బంది కలగకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని, సాయంత్రం వేళలో పోలీస్ గస్తీని అక్కడ ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల అవకతవకల గురించి ఫార్మసిస్టుల ధర్నా

- మొత్తం 53వేల ఓట్లు, ఫార్మసీ కౌన్సిల్ వాళ్ళు లెక్క చూపింది 29,406 ఓట్లు - ఐతే మిగతా 23,406 ఓట్లు ఎవరు మింగారు
- ఫార్మసీ కౌన్సిల్ ఖజానా దాదాపు రూ.1 కోటి బూడిద పాలు - తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల్లో భారీగా అవకతవకలు
- అవకతవకలకు పాల్పడ్డ రిజిస్టర్ యోగానన్ జూనియర్ క్లబ్ గోపీనాడు
- ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్, జూనియర్ క్లర్క్ పై చర్యలకు డిమాండ్
- పిసిఐ సర్టిఫికెట్ పోస్టు ద్వారా చేరుతుంది కానీ పోస్టల్ బ్యాలెట్ మాత్రం చేరదా.?
- 20వేల పోస్టల్ బ్యాలెట్ లో 6500 రిజెక్ట్ చేయడానికి గల కారణాలు ఏమిటి.?
- తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ లో అనేక అవకతవకలు ఉన్నాయి, పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని ప్రభుత్వానికి వినతి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల నిర్వహణలో అవకతవకలకు పాల్పడుతు పూర్తిగా విఫలమైన రిజిస్ట్రార్ యోగానంద, జూనియర్ క్లర్క్ గోపినాడు కార్యాలయ సిబ్బంది అక్రమాల పై పూర్తిస్థాయి విచారణ చేపించాలని తెలంగాణ ఫార్మా సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల సంజయ్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదట ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారబం 10 నవంబర్ 2023 అని న్యూస్ పేపర్ లో 31 ఆగస్టు 2023 న నోటిఫికేషన్ ఇచారు. కానీ 7 నవంబర్ 2023 న మళ్ళీ పేపర్ లో నోటిఫికేషన్ ఇచ్చారని సార్వత్రిక ఎన్నికల కారణంగా 11 డిసెంబర్ 2023 కు వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. ఓటింగ్ జరిగాక దాదాపు ఒక్క నెల పాటు ఓట్లను లెక్కించకుండ అలాగే కాలక్షేపం చేయడం వెనక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ లోపు ఓట్లన్నీ తారు మారు అయ్యే అవకాశాలు 100% ఉంటాయన్నారు. సార్వత్రిక ఎన్నికల కోడ్ వున్నట్టు 31 ఆగస్ట్ న అని అందరికీ తెలుసు అలాంట పుడు ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలు ఎందుకు నిర్వహించారు. మొత్తం ఓట్లు 53 వేలు, కానీ 29,594 వాళ్ళు లెక్క చూపింది. 23,406 ఓట్ల లెక్క ఎక్కడ.? అని ఆయన మండిపడ్డారు. ఫార్మసీ కౌన్సిల్ ఖజానా దాదాపు రూ.1 కోటి బూడిద పాలు చేసిన రిజిస్ట్రార్ యోగానంద. రాష్ట్ర వ్యాప్తంగా 53వేల ఫార్మసిస్టుల భవిష్యత్తును, జీవితాలను దుర్భరంగా భ్రష్టు పట్టిస్తున్న ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్, జూనియర్ క్లర్క్ పై పై వెంటనే విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల నిర్వహణలో దాదాపు ? 80 లక్షల నుండి కోటి రూపాయలు ఖర్చు ఉంటుందని ఫార్మసీ కౌన్సిల్ ఖజానాను బూడిద పాలు చేసిన ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ పై సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు.

## ఎంక్వైరీ కమీషన్ ను వెయ్యాలి:
### ఆకుల సంజయ్ రెడ్డి ఓట్ల లెక్కింపు-అవకతవకలు

1.ఫామ్ డి డిక్లరేషన్లు లో సీరియల్ నంబర్, బ్యాలెట్ పేపర్లో సీరియల్ నెంబర్ లేదు
2.ఫామ్ డి పై పెట్టిన సిగ్నేచర్ ఫార్మసిస్ట్ కౌన్సిల్ లో చేసిన సిగ్నేచర్ వెరిఫై చేయాలి
3. 53 వేల ఫార్మసిస్ట్ ఓటర్ల లో రిజిస్టర్ పోస్టులు ఎంతమందికి చేరాయి.?
4.రెండు రోజుల్లో అడ్రెస్స్ దొరకక పోతే పోస్ట్ మెన్ రిటర్న్ పోస్ట్ చేయడం ఏమిటి
5.ఫార్మసిస్ట్ కౌన్సిల్లో రిజిస్ట్రేషన్ చేసినప్పుడు సర్టిఫికేట్ ఇంటికి పోస్ట్ చేరుతుంది, కానీ పోస్టల్ బ్యాలెట్ మాత్రం చేరదు విడ్డూరం.
6.నేరుగా అభ్యర్థి కౌన్సిల్ కి సర్టిఫికేట్ తో వెళ్ళిన రిటర్న్ అయిన బ్యాలెట్ పోస్ట్ ఇవ్వని వైనం.?
7.20 వేల ఓట్లు పోస్ట్ ద్వారా పోల్ అవుతే 6500 రిజెక్ట్ ఎలా చేశారు.? కారణాలు ఎందుకు చెప్పరు.?
8.సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి, ఫార్మసిస్ట్ ల సంతకాలు వెరిఫై చేయాలి

ఆకుల సంజయ్ రెడ్డి, తేజ శివకుమార్, కొలిపాక బాలరాజు, మాడెం ప్రభాకర్, కన్నెబోయిన శ్రీనివాస్, కంభంపాటి శ్రీకాంత్, ఏం సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తికొండ నియోజకవర్గ స్థాయి
## అభివృద్ధి సంక్షేమ కార్యక్రమం

**పత్తికొండ** పత్తికొండలో ఆదోని రోడ్డు నందు ఉన్న గోపాల ప్లాజా నందు ఎమ్మెల్యే కంగాటి శ్రీ దేవమ్మ ఆధ్వర్యంలోపత్తికొండ నియోజకవర్గం రివ్యూ మీటింగ్ నిర్వహించారు, ముఖ్య అతిథులుగా, ఆర్థిక శాఖ మంత్రి బుగ్గనరాజేంద్రనాథ్, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి , హాజరయ్యారు .అనంతరం మీడియాతో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్,మాట్లాడుతూప్రతి నియోజకవర్గంలో అత్యవసర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట తాగునీరు, డ్రైనేజీలు, రహదారులు, ప్రభుత్వ భవనాలు, దీర్ఘకాలం నుంచి పెండింగ్ ఉన్న నిర్మాణాలకు ప్రాధాన్యతప్రజలకు ఉపయోగపడే వసతుల ఏర్పాటుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లాలోని 8 నియోజకవర్గాలపై సమీక్ష పత్తికొండతో పూర్తి అయింది తెలిపారు. అనంతరంఎమ్మెల్యే కంగాటి శ్రీ దేవమ్మ మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గంలోని కీలకమైన రోడ్లు, ఆరోగ్య కేంద్రాలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల ఏర్పాటుకు కృషి చేశాం వెల్దుర్తిలోని రామళ్లకోట వద్ద ఆర్ అండ్ బీ నిర్మించినరహదారి,వంతెనను పూర్తి చేశాం హోసూరు-మొలగవల్లికి రూ.7.20 కోట్లతో రహదారి నిర్మించాం రూ.44 కోట్లతో బేతంచెర్ల-రామళ్లకోట రహదారి నిర్మాణం తుది దశకు చేరింది రూ.5.70 కోట్లతోపగిడిరాయి-కలచట్ల రోడ్డు నిర్మిస్తున్నాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 బెడ్లతో సామాజిక ఆరోగ్య కేంద్రంగా తీర్చిదిద్దాం రూ.3 కోట్లతో వెల్దుర్తి మండలంలో కృష్ణగిరి రిజర్వాయర్ నుంచి వాటర్ పైప్ లైన్ఏర్పాటు రూ.30 కోట్లతో గోవర్ధనగిరి, శ్రీరంగాపురం, ఎల్.కొట్టాల, గుంటుపల్లె, శభాష్ పురం, చిన్నపొదిళ్ల, మద్దికెర వంటి చాలా మారుమూల గ్రామాలకు రహదారులు నిర్మిస్తున్నాంపత్తికొండ పట్టణంలోరహదారుల విస్తరణ, భూ సేకరణ పనులు పూర్తి దశకు చేరాయి జొన్నగిరి, పత్తికొండ ఆర్టీసీ బస్టాండ్, గెస్ట్ హౌస్ ఆధునికీకరణ చేపడుతున్నాం గాజులదిన్నె ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 4 టీఎంసీల నుంచి5 టీఎంసీలకు పెంచాం హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా పత్తికొండ నియోజకవర్గంలోని చెరువులకు నీరు నింపి 5 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాం గతంలో ఎప్పుడూ లేనన్ని శాశ్వతఅభివృద్ధి పనులు, సంక్షేమం ఇపుడు ప్రజలకు చేరుతుంది

## పల్లె వెలుగు బస్సు బోల్తా

**ఏలూరు** ఏలూరు జిల్లా కైకలూరు సమీపంలో పల్లె వెలుగు బస్సు అదుపు తప్పి కొల్లేటిలోకి పల్టీ కొట్టింది. బస్సు ఏలూరు డిపో కి చెందినది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో సుమారు 30 మందికి పైగాప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. స్థానికులు బస్సు అద్దాలు పగలగొట్టి ప్రయాణికులను బయటకు తీసారు.

## స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులు
## అందజేసిన పవిత్ర రెడ్డి

**శ్రీకాళహస్తి** 17వ వార్డు సచివాలయం నందు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె పవిత్ర రెడ్డి బియ్యపు లబ్ధిదారులకు,అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి అందజేశారు. పవిత్ర రెడ్డి మాట్లాడుతూవైద్య రంగంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విప్లవాత్మకమైన సంస్కరణలను ప్రవేశపెట్టరని. ప్రతి ఇంటికీ ఆరోగ్య సేవలు అందేలా ప్రణాళికను రూపొందించి, పేదలు ఎవరూ వైద్యం నిమిత్తం అప్పులపాలు కారాదనే ఉద్దేశంతో వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం గతంలో ఐదు లక్షలు ఉండే పరిమితిని రాష్ట్ర ప్రభుత్వం మానవతా దక్పథంతో రూ.25 లక్షల వరకు పెంచిందన్నారు. క్యాన్సర్ వ్యాధిపై పరిమితిలేదని తెలిపారు. ఈ సువర్ణ అధ్యాయానికి రాష్ట్ర ప్రభుత్వం నాంది పలికిందని ,నూతనంగా రూపొందించిన ఫీచర్స్‌తో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులను నేడు లబ్ధిదారులకు తాము అందజేశామని,. ప్రతి పేద కుటుంబంఒక ఏడాది కాలంలో రూ.25 లక్షల వరకు వైద్య సేవలు వరకు వైద్య సేవలు పొందవచ్చున్నారు. ఈ కార్డులను సంబంధించి అధికారులు ఇంటి వద్దకే వచ్చి ప్రజలకు అందజేస్తారని తెలియజేశారు ,పేదోడికష్టాన్ని అర్థం చేసుకుని నేడు ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి కుటుంబాన్ని ఆరోగ్యంగా చూడాలని ఉద్దేశంతో, నేడు ఆరోగ్యశ్రీ 25 లక్షల వరకు పెంపుదల చేసినందుకు నియోజకవర్గప్రజల తరఫున శ్రీపవిత్ర రెడ్డి ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీవారి ఆలయంలో
# డిసెంబరు 23న వైకుంఠ ఏకాదశి

- 24న వైకుంఠ ద్వాదశి
- డిసెంబరు 22న అదేరోజు దర్శనానికి సంబంధించిన సర్వదర్శనం టోకెన్ల రద్దు
- డిసెంబరు 22వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీ ప్రారంభం

**తిరుమల :** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబరు 23 నుండి జనవరి 1వ తేదీ వరకు 10 రోజుల పాటు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేపడుతోంది. ఈసందర్భంగా డిసెంబరు 23న వైకుంఠ ఏకాదశి, 24న వైకుంఠ ద్వాదశి పర్వదినాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. డిసెంబరు 22న అదేరోజు శ్రీవారి దర్శనానికి సంబంధించి తిరుపతిలోమంజూరు చేసే సర్వదర్శనం టైంస్లాట్ టోకెన్లను టీటీడీ రద్దు చేసింది. భక్తులు తిరుమలలో వైకుంఠం క్యూకాంప్లెక్స్ ద్వారా సర్వదర్శనంలో ఆరోజు శ్రీవారిని దర్శించుకోవచ్చు. డిసెంబరు 22వ తేదీమధ్యాహ్నం 2 గంటల నుండి తిరుపతిలోని తొమ్మిది ప్రాంతాల్లో వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీ ప్రారంభమవుతుంది. టోకెన్లు పూర్తయ్యే వరకు నిరంతరాయంగా టోకెన్ల జారీ జరుగుతుంది. భక్తులు ఈవిషయాన్ని గమనించాలని కోరడమైనది.

**కార్యక్రమాల వివరాలు** డిసెంబరు 23న వైకుంఠ ఏకాదశి నాడు ఉదయం 9 నుండి 10 గంటల నడుమ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారుస్వర్ణరథంపై ఆలయ నాలుగుమాడ వీధులలో భక్తులకు దర్శనమిస్తారు. ఈ సందర్భంగా తిరుమల నాదనీరాజనం వేదికపై మధ్యాహ్నం 12 గంటల నుండి భగవద్గీతలోని 18 అధ్యాయాల్లో గల 700శ్లోకాలతో సంపూర్ణ భగవద్గీత అఖండ పారాయణం చేస్తారు. సాయంత్రం 6 గంటల నుండి శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహిస్తారు. డిసెంబరు 24న వైకుంఠ ద్వాదశిని పురస్కరించుకునితెల్లవారుజామున 4.30 నుండి 5.30 గంటల వరకు శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్ల చక్రస్నాన మహోత్సవం వైభవంగా జరగనుంది. ఈరోజును స్వామి పుష్కరిణి తీర్థ ముక్కోటి అని కూడా పిలుస్తారు.

## రైతులకు కరువు పరిహారం ఇవ్వాలి
## ఉపాధి పనులు కల్పించాలి

**దేవనకొండ** ఈ సంవత్సరం అనావృష్టి వలన తీవ్ర కరువు నేపథ్యంలో ప్రభుత్వం కరువు ప్రకటించి చేతులు దులుపుకుందని వెంటనే రైతులకు కరువు పరిహారం, వలసల నివారణకు ఉపాధి పనులు కల్పించాలనివ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీర శేఖర్, సిఐటియు మండల కార్యదర్శి అశోక్ ,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మహబూబ్బాషా, రైతు సంఘం మండల నాయకులు శ్రీరాములు లు డిమాండ్ చేశారు. రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘాల రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు బుధవారం నాడు మండల వ్యాప్తంగా కరువు పరిహారం, ఉపాధి పనులుకల్పించాలని రైతులను కరువు నుండి ఆదుకొనాలని డిమాండ్ చేస్తూ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి దేవనకొండ, వెలమకూరు ,అలార్దిన్నె ,తెర్నేకల్లు, పాలకుర్తి, బి సెంటరు ,కరివేముల, జిల్లేడుబుడుకల, కప్పట్రాళ్ల, మాచాపురం, నెల్లిబండ గ్రామ సచివాలయల ముందు నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందజేశారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూఆ కరువు వలన రైతులు తీవ్రంగానష్టపోయారని రైతులు వేసిన అన్ని పంటలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఎకరాకు 50 వేల రూపాయల పరిహారం చెల్లించాలని, కరువు కారణంగా ఉపాధి కోల్పోయిన వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీపనులు 200 రోజులు కుటుంబానికి కల్పించి,రోజువారి వేతనం 600 రూపాయలు ఇవ్వాలని, 8 వారాల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ,వలసల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో బాల బాలికల కొరకు సీజనల్హాస్టల్ లు ఏర్పాటు చేయాలని 14 రకాల నిత్యవసర సరుకులు రేషన్ డిపోల ద్వారా ఉచితంగా ఆరు నెలలపాటు ఇవ్వాలని, కర్నూలు జిల్లాలో ఉన్న అన్ని మండలాలను కరువు మండలాలుగాప్రకటించాలని, కౌలు రైతుల కు కరువు పరిహారం చెల్లించాలని బ్యాంకులో ఉన్న అన్ని రకాల పంటరుణాల ను మాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు, మండలంలో వివిధ గ్రామాల్లో గ్రామాల సచివాలయల ఎదుట నిరసన వ్యక్తం చేసి అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ నిరసన కార్యక్రమాల్లో రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు బజారి ,యూసుఫ్, నాగేష్ ,పాండు, పరమేశు, కేపీరాముడు, గాజుల శ్రీనివాసులు బడే సాబ్, కృష్ణ, రామాంజనేయులు , రామకృష్ణ మహేష్ హమీద్ తదితరులు పాల్గొన్నారు

## మాదిగల యుద్ధభేరి మహాసభను
## విజయవంతం చేయండి

- సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పందింటి సుబ్బయ్య మాదిగ



**నెల్లూరు** ఎస్సీ వర్గీకరణ సాధించడమే ధ్యేయంగా ఏపీ ఎమ్మార్పీఎస్, సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 31వ తేదీన చలో విజయవాడ మహాసభ నిర్వహిస్తున్నట్లు సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ పందింటి సుబ్బయ్య మాదిగ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని అంబేద్కర్ భవన్లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలోఎన్ని ప్రభుత్వాలు మారుతున్న మాదిగలను మోసం చేస్తూనే ఉన్నారని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో వెంటనే ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.
సార్వత్రికఎన్నికల్లో మాదిగలకు టిక్కెట్లు కేటాయించాలని పాటు నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత కల్పించిన వారికే మాదిగలు మద్దతు ఇస్తారని ఆయన ప్రకటించారు. వర్గీకరణతో పాటు మాదిగల హక్కుల సాధనలక్ష్యంగా నెల్లూరు నగరంలో ఫిబ్రవరిలో యుద్ధభేరి మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరిపోగు వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ అధికారంలోకి వస్తే100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని ప్రకటించిన భారతీయ జనతా పార్టీ మాట తప్పిందని విమర్శించారు. వర్గీకరణ ఉద్యమాన్ని మందకృష్ణ మాదిగ తాకట్టు పెట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధరాజకీయ పార్టీల ప్రతినిధులు మాతంగి కృష్ణ, బర్రె శ్రీనివాసులు, వెంకట్రావు మాదిగ, కన్యకేశ్వరరావు, డేగ రాఘవేంద్ర ముదిగొండ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని కార్యాలయాల తరలింపుపై హైకోర్ట్ సీరియస్



**అమరావతి ::** క్యాంప్ కార్యాలయం ముసుగులో రాజధాని కార్యాలయాల తరలింపుపై హైకోర్ట్ సీరియస్ వ్యాఖ్యలు చేసింది. తరలింపును సవాల్ చేస్తూ రైతులు వేసిన పిటీషన్‌పై బుధవారం హైకోర్ట్‌లో విచారణ జరిగింది. ఈ పిటీషన్‌ను ముగ్గురు సభ్యుల ధర్మాసనంకు పంపుతామని హైకోర్ట్ చెప్పింది. అక్కడ ఇప్పటికే విచారణ పెండింగ్‌లో ఉన్నాయని.. ఈ లోపు పిటీషన్ వేసిన రైతుల ఆందోళనను పరిగణలోకి తీసుకోవాల్సి ఉందని హైకోర్ట్ న్యాయమూర్తి తెలిపారు. రాజధాని కార్యాలయాల తరలింపుపై స్టేటస్ కో విధిస్తామని ధర్మాసనం చెప్పింది. దీంతో తాము ప్రభుత్వం నుంచి ఆదేశాలు తీసుకుంటామని ప్రభుత్వ న్యాయవాది చెప్పారు. తదుపరి విచారణను హైకోర్టు రేపటి(గురువారం)కి వాయిదా వేసింది

# భూమి కబ్జా చేశారనేది పచ్చి అబద్ధం..!

- అది అక్షరాలా నేను కొనుగోలు చేసిన భూమి
- అనాధ ఆశ్రమం కోసం రెండెకరాల భూమి కొన్నా
- నాపై బీఎస్పీ నాయకుడు పేగ నరేష్ చేసిన ఆరోపణలు అవాస్తవం
- విలేకరుల సమావేశంలో జనగామ రామస్వామి వెల్లడి
- నరేష్ పై పరువు నష్టం దావా వేస్తానని స్పష్టీకరణ

**కమాన్ పూర్** రామగిరి మండల బిఎస్పి నాయకుడు పేగ నరేష్ తనపై చేసిన ఆరోపణలన్ని అవాస్తవమని జనగామ రామస్వామి స్పష్టం చేశారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వే నెంబర్ 369లో రెండు ఎకరాల భూమి తాను స్వయంగా కొనుగోలు చేసిన భూమి అని రామస్వామి వెల్లడించారు. సుందిళ్ల గ్రామానికి చెందిన గర్రెపెల్లి ప్రమీల అనేమహిళ వద్ద తాను ఈ భూమి కొనుగోలు చేసినట్లు వివరించారు. భూమి కొనుగోలుకు సంబంధించిన పత్రాలతో పాటు ఇతర అధికారిక ఆధారాలను విలేకరుల ముందు ఉంచారు. తాను ఈ భూమిని కబ్జాచేసినట్లు పత్రికల్లో వార్తలు వచ్చిన నేపథ్యంలో దానికి స్పందించి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.
నరేష్ ఆరోపణలన్నీ అవాస్తవం..తాను భూమి కబ్జా చేసినట్లు నరేష్ పచ్చి అబద్దాలను వల్లెవేశారని జనగామ రామస్వామి స్పష్టం చేశారు. కబ్జా చేసినట్లు ఆయన వద్ద ఏమన్నా ఆధారాలు ఉంటే బయటపెట్టాలని సవాల్ విసిరారు.తనకున్న అధికారిక ఆధారాలను బహిరంగంగా చూపిస్తానని, మరి నరేష్ వద్ద ఏ ఆధారాలు ఉండబట్టి కబ్జా చేసినట్లు ఆరోపణ చేశాడని ప్రశ్నించారు. తాను భూమి కబ్జా చేశానని చెబుతున్నా నరేష్ సుందిళ్లభూముల విషయంలో ఏం చేస్తున్నాడో అందరికీ తెలుసని రామస్వామి విరుచుకుపడ్డారు చివరికి రజక సంఘానికి ఇచ్చిన రెండు ఎకరాల 10 గుంటల భూమిని స్వాహా చేసేందుకు కుట్ర పన్నుతున్నారనివిమర్శించారు. రజక సంఘం సభ్యులను బెదిరింపులకు గురి చేస్తూ నరేష్ వివిధ దందాలు చేస్తున్నాడని వాపోయారు. ప్రస్తుత మంత్రి శ్రీధర్ బాబు గతంలో అధికారంలో ఉన్నప్పుడు సంఘానికి స్థలంకేటాయించడంతో పాటు నాలుగు లక్షల నిధులను కూడా మంజూరు చేసినట్లు రామస్వామి ప్రస్తావించారు. సదరుసలంలో దోబీ ఘాట్ నిర్మాణం కూడా జరిగిందని ప్రత్యేకంగా బోరు కూడా వేశారని చెప్పారు.అయినప్పటికీ రజక సంఘం సభ్యులను బెదిరించి అటు వైపు రాకుండా నరేష్ కుటిల యత్నాలు చేస్తున్నారని రామస్వామి తెలిపారు.
**20 ఏళ్ల ఆశయ సాధన కోసం...** సుందిళ్లలోని సర్వేనెంబర్ 369లో కొనుగోలు చేసిన భూమికి ఒక లక్ష్యం ఉందని రామస్వామి వెల్లడించారు. కష్టాల్లో ఉన్న అనాధల కోసం ఆశ్రమం నిర్మించాలనే ప్రగాఢ సంకల్పంతో ఈ భూమి కొన్నాననివివరించారు. అనాధ ఆశ్రమం నిర్మించాలనేది తన 20 ఏళ్ల జీవిత ఆశయమని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే గ్రామపంచాయతీ నుండి అన్ని అనుమతులు పొందానని సర్వే కూడా చేయించి ఇప్పటికేరెండు లక్షల రూపాయలు విలువైన పనులు కూడా ప్రారంభించినట్లు తెలిపారు ముందస్తుగా రెండు రూములను కూడా నిర్మించినట్లు చెప్పారు. అయినప్పటికీ తానే రెండు షెడ్లతో పాటు భూమి కబ్జాచేసినట్లు నరేష్ ఆరోపించడం విచిత్రంగా ఉందని రామస్వామి ఎద్దేవా చేశారు. ఒక నిబద్ధతతో అనాధ ఆశ్రమం నిర్మించాలని చూస్తుంటే నరేష్ లాంటి వ్యక్తులు జీర్ణించుకోలేక ఆ మహాత్కార్యానికి అడ్డంకులు సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు.
పరువు నష్టం దావా వేస్తా..: తనపై అసత్య ఆరోపణలు చేసిన పేగ నరేష్ పై పరువు నష్టం దావా వేస్తానని రామస్వామి స్పష్టం చేశారు. ఏ ఆధారాలు లేకుండా నిరాధారమైన ఆరోపణలు చేయడం భావ్యం కాదన్నారు. పలు దినపత్రికల్లోవార్త రావడం తనను చాలా బాధించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాగా రెవెన్యూ అధికారులు సైతం వచ్చి వాస్తవ పరిస్థితిని పరిశీలించి వెళ్ళారని తెలిపారు. తన షెడ్ల పక్కన ఉన్న రోడ్డుకు, తనకు ఏసంబంధం లేదని వివరించారు. నిరాధార ఆరోపణలు చేసిన సందర్భాల్లో విలేకరులు కూడా కొంత ఆచితూచి వ్యవహరించాలని, ఆధారాలు చూపాలని అడిగితే బాగుంటుందని తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. గతంలోని భూమి యజమాని భార్య గర్రెపెల్లి ప్రమీల మాట్లాడుతూ తన ఆర్థిక ఇబ్బందుల వల్ల తానే భూమి అమ్మినట్లు తెలిపారు. ఇది కబ్జా భూమి అనడాన్ని ఆమె కొట్టి పారేశారు. తన బిడ్డవివాహం సందర్భంగా భూమి అమ్మానని వివరించారు. విలేకరుల సమావేశంలో రజక సంఘం సభ్యులు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు నూతన హక్కులు సాధించింది టీబీజీకేఎస్ఎ

**కమాన్ పూర్** సింగరేణి సంస్థ రామగుండం రీజియన్ 2 ఓసిపి 3 ఎస్ అండ్ డి సెక్షన్ ఆవరణలో ఆర్జి టు వైస్ ప్రెసిడెంట్ ఐలి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన తెలంగాణ బొగ్గని కార్మిక సంఘం ఈ మీటింగ్ కిముఖ్యఅతిథిగా హాజరైన మిర్యాల రాజి రెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నిత్యం కార్మిక సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేసి కోలిండియా కు భిన్నంగా 18 రకాలహక్కులను సాధించిందని సింగరేణి కార్మిక వర్గాన్ని ఎటువంటి ఆందోళన కార్యక్రమానికి ఎటువంటి ఆందోళన కార్యక్రమానికి పిలుపునివ్వకుండా 60 కి పైగా హక్కులు సాధించామని తెలంగాణ బొగ్గు గనికార్మిక సంఘం ఏర్పడింది కార్మికుల హక్కుల సాధన కోసమని ప్రభుత్వం ఏర్పడక ముందే కార్మికుల కోసం పోరాటం చేసి అనేక హక్కులు సాధించామని కొంతమంది స్వార్థ నాయకులు మాత్రమే సంఘాన్ని విడిచి అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఎన్నడూ కార్మిక వర్గం ప్రయోజనాలు పట్టని ఆ నాయకులను కార్మిక వర్గం పట్టించుకోదని అన్నారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి ఉన్నదని ప్రభుత్వంఏర్పడక ముందే పోరాటం చేసి కార్మికులకు డ్రెస్ కోడ్ పేపర్, ఎక్స్ గ్రేషియా పెంపు, లాభాల వాటా పెంపు, పెండింగ్ ఉద్యోగాలు ఇలా చాలా సాధించామని టిఆర్ఎస్ ప్రభుత్వం గెలిచిన తర్వాత వారసత్వఉద్యోగాల ద్వారా 12000 పైచిలుకు ఉద్యోగాలు ఇప్పించడంతోపాటు ఎక్స్టర్నల్ రిక్రూట్మెంట్ ద్వారా 4800 ఉద్యోగాలు 600 మంది డిస్మిస్ కార్మికులకు ఉద్యోగ అవకాశం కల్పించడం, తల్లిదండ్రులకు కార్పొరేట్వైద్యం బేసిక్ పై ఉన్న వన్ పర్సెంట్ ఎలక్ట్రిక్ చార్జి రద్దు ఉచిత ఏసి పవర్ సౌకర్యం రెండు అదనపు పీహెచ్డీలు ఇలా ఎన్నో కొత్త హక్కులు సాధించుకున్నామని ప్రభుత్వం ఉన్నా లేకున్నా పోరాటం చేసిహక్కులు సాధించే శక్తి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ అండ్ డి ఫిట్ సెక్రెటరీ అటుకుల రవీందర్ రెడ్డి గారితో పాటు అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ చంద్రమౌళిరెసిడెన్షియల్ కమిటీ ముస్కుల్ అనిల్ రెడ్డి, సేఫ్టీ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, రాజమౌళి, లింగారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కొప్పుల శ్రీనాథ్, నరసింహులు, బొడ్డు రమేష్, ప్రవీణ్, రాజేశం, విజయ భాస్కర్, గిల్లుసదయ్య, సూర్య ప్రకాష్, బొద్దుల నరసయ్య, కూర తిరుపతి, బేతి చంద్రయ్య, తోకల సమ్మయ్య, మామిడి తిరుపతి, మార్క్ నరేష్ చౌడ శ్రీనివాస్ చంద్రశేఖర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

# ప్రభుత్వ విఫ్ అడ్లూరి లక్ష్మణ్ని సన్మానించిన కృష్ణారావు



**జగిత్యాల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ గా ఎన్నికై మొదటి సారిగా జగిత్యాల జిల్లా కేంద్రానికి విచ్చేసిన ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు బుగ్గారం మండల కేంద్రంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన కు శాలువాలతో సన్మానించారు.. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజం, పట్టణ ఉపాధ్యక్షులు నయీమ్,ప్రధాన కార్యదర్శి నర్సయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి ఉన్నారు.

# వైకాపాలో మగాళ్లే లేదు

**నెల్లూరు** వైసీపీ లో మగాళ్లే లేరని ఎద్దేవా చేశారు టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి.అక్రమ మైనింగ్ పై సోమిరె డ్డి చంద్రమోహన్ రెడ్డి చేస్తున్న ఆందోళ నను అడ్డుకునేందుకు హిజ్రాలను పం పడంపై ఆయన మండిపడ్డారు. వైసీపీ నేతలకు దమ్ము, ధైర్యం లేకపోవడంతో నే హిజ్రాలను పంపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హిజ్రాల పార్టీ అని పెట్టుకోవాలని సూచించారు. వైసీపీ ఎమ్మెల్యేలందరికీ చీరలు, పూలు పంపిస్తామని.. ఇకపై హిజ్రాలతోనే తిరగాలంటూ ఛలోక్తులు విసిరారు.

# కూలిన వంతెన.. రాకపోకలు నిలిపివేత



**అనకాపల్లి** అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం విజయరామరాజుపేట నుంచి వడ్డాది వైపు వెళ్లే రోడ్లో బ్రిడ్జి ఒకపక్క కుంగిపోయింది. అదృష్టవశాత్తు వాహనాలు ఏవీ ఆ సమమంలో లేవు. పోలీసులు వచ్చి బ్రిడ్జ్ పైనుంచిచ వాహనాల రాకపోకలను నిలిపివేసారు

# వాహనాలకు నిప్పు పెట్టిన మావోయిస్టులు

**బీజాపూర్** గడ్చిరోలి జిల్లా భమ్రాగడ్ ఎటపల్లి తాలూకాలో నక్సలైట్లు మళ్లీ విరుచుకపడ్డారు. ఒక జేసీబీ, మూడు ట్రాక్టర్లకు నిప్పు పెట్టారు. భామ్రగడ్ తాలూకాలోని హిదూర్ పొయిర్కోటి రోడ్డు పనులు కొన్ని రోజుల నుంచి ప్రారంభమయ్యాయి. మంగళవారం రాత్రి పది గంటల ప్రాంతంలో నక్సలైట్లు ఈ పని వాహనం ఉన్న ప్రదేశానికి వచ్చి వాహనాలకు నిప్పు పెట్టారు. భమ్రాగఢ్ తాలూకాలోని హిదూర్లో ఘటన జరిగింది

# దుర్గమ్మను దర్శించుకున్న సింధు

**విజయవాడ** భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు ఇవాళ ఉదయం విజయవాడ కనకదుర్గమ్మను



దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం ఈఓ రామరావు సింధుకు ప్రసాదంతో పాటు అమ్మవారి చిత్రపటం అందజేశారు.

# నాగలదిన్నె వంతెనను ప్రారంభించిన మంత్రి బుగ్గన

**కర్నూలు** మూడు రాష్ట్రాల ప్రజల రాకపోకలకు కీలకమైన నాగలదిన్నె వంతెనను ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రారంభించారు.కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులోని నందవరం మండలంలో రూ.42 కోట్లతో నిర్మించిన నాగలదిన్నె వంతెన నిర్మాణం ఎమ్మిగ నూరు ప్రజలకోసం చేసిన శాశ్వత అభివృద్ధిగా మిగులుతుందని మంత్రి పేర్కొన్నారు. నాగలదిన్నె బ్రిడ్జిని పూర్తి చేయడం కోసం ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి పడ్డ శ్రమ, తపన మాటల్లో చెప్ప లేనిదని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ స్పష్టం చేశారు. 2009లో కర్నూలు వరదల వల్ల పాత వంతెన కొట్టుకు పోయిన తరుణంలో 2011లో కొత్త వంతెనను నాటి ప్రస్తుత ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మంజూరు చేయించు కున్నారని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేం ద్రనాథ్ వెల్లడించారు. అనేక కారణాల వల్ల బ్రిడ్జి నిర్మాణానికి పదేళ్ల కాలం పట్టినా ఎట్టకేలకు పట్టువదల కుండా ఎన్ని అవాంతరాలొచ్చినా అధి గమిం చి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. ప్రజలకు ఎంతో అవస రమైన ఈ వంతెన నిర్మాణానికి ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే అడగ్గానే అంగీకరించిన విషయాన్ని ఆర్థిక మం త్రి గుర్తు చేశారు. త్వరలోనే తుంగభద్ర నదికి అవతల ఉన్న రహదారిని మరింత సామర్థ్యవంతంగా తీర్చిదిద్దేం దుకు కృషి చేయనున్నట్లు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ స్పష్టం చేశారు.

# పెండింగ్ డిఏ, పీఆర్సీ బకాయిలు వెంటనే చెల్లించాలి

**- టిఆర్టీఎఫ్ రాష్ట్ర నాయకులు గంగుల రణధీర్**

**కోరుట్ల :** ఉద్యోగ, ఉపాధ్యాయులకు దీర్ఘ కాలంగా పెండింగ్ లో వున్న డిఏ, పీఆర్సీ తదితర బకాయిలు చెల్లించాలని టిఆర్టీఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి గంగుల రణధీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం కోరుట్ల పట్టణంలో నిర్వహించిన టిఆర్టీఎఫ్ (తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్) సమావేశంలో గంగుల రణధీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న 3 డిఏలు, పీఆర్సీ బకాయిలు, ఇఎల్ఎస్ సరెండర్, జిటిఎఫ్ పార్టీ ఫైనల్, మెడికల్ రిమెంబర్స్ మెంట్ తదితర పెండింగ్ బిల్లులు తక్షణం చెల్లించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవచూపాలని కోరారు. ఈ సందర్భంగా నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి టిఆర్టీఎఫ్ పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల, ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అంటూనే గత ప్రభుత్వం రావాల్సిన బకాయిలన్నింటిని ఎగవేస్తూ మొండి చేయి చూపిందని, నూతన ప్రభుత్వంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వివిధ హదాల్లోని మండల, జిల్లా, రాష్ట్ర బాధ్యులు తూదురి సతీష్ గౌడ్, కోరుట్ల రాజ్ కుమార్, ఆర్.పవన్ కుమార్, యం.లక్ష్మీప్రాంతం, గోరుమంతల మూర్తి, గౌరి భూమేశ్వర్, సి.హెచ్.రాంప్రసాద్, సత్యనారాయణ, సి.రాజగంగారాం, డి.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కిక్ బాక్సింగ్ విజేతకు అడ్లూరి సత్కారం

**- కిక్ బాక్సింగ్ జాతీయ స్థాయి పోటీలకు బుగ్గారం విద్యార్థి**

**- భవిష్యత్తు లో అండగా ఉంటానని అడ్లూరి హామీ**

**జగిత్యాల** జిల్లా లోని బుగ్గారం మండల కేంద్రంకు చెందిన నగునూరి హరీష్ ఇటీవల వరంగల్ లో జరిగిన కిక్ బాక్సింగ్ పోటీలో గెలుపొంది వెండి పథకం సాధించారు.



త్వరలో ఢిల్లీ లో జరుగనున్న కిక్ బాక్సింగ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హరీష్ ను అభినందించారు. శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం అడ్లూరి లక్ష్మన్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఎన్నో పోటీలలో పాల్గొని విజయం సాధించాలన్నారు. అదేవిధంగా భవిష్యత్తు లో అండగా ఉంటానని హరీష్ కు హామీ ఇచ్చారు.

# విదేశీ విద్యతో వృద్ధి సాధించాలి

**విజయవాడ :** విదేశీ విద్యా దీవెన, సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకాల నిధులను సీఎం జగన్ విడుదల చేశారు. 51 మందికి కొత్తగా అడ్మిషన్లు వచ్చాయి. వారికి ఈ కార్యక్రమం ద్వారా ఫీజులు రూ.9.5 కోట్లు ఇవ్వడంజరుగుతోంది. ఇదొక్కటే కాకుండా విదేశాల్లో ఉన్నత విద్య కోసం ఇప్పటి దాకా చదువుతున్న 408 మంది పిల్లలకు, ఈ సీజన్ లో ఫీజులు చెల్లించాల్సిన 390 మందికి వాళ్ల ఫీజు కలుపుకుంటేరూ.41.59 కోట్లు ఇవ్వడం జరుగుతోంది. దాదాపుగా రూ.107 కోట్లు 408 మంది పిల్లల కోసం ఈ పథకం పెట్టినప్పటి నుంచి ఖర్చు చేస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. టైమ్స్ హయ్యర్ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్లోగానీ, లేదా క్యూఎస్ ర్యాకింగ్స్ లో గానీ టాప్ 50 కాలేజీల్లో 21 ఫ్యాకల్టీలు కవర్ చేస్తూ 350 కాలేజీలు.. వీటిలో సీట్లు ఎవరికి వచ్చినా కూడా మొత్తం ఫీజు చెల్లిస్తున్నామనిసీఎం జగన్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు సంబంధించిన వారికి రూ.కోటీ 25 లక్షల దాకా, మిగిలిన వారికి రూ.కోటి దాకా అందిస్తున్నామన్నారు. మిమ్మల్ని చూసి మిగిలిన వాళ్లు స్ఫూర్తి పొంది,టాప్ కాలేజీలలో సీట్లు తెచ్చుకొని మీ తలరాతలు మారడానికి ఉపయోగపడాలి. ఎక్కడో ఒక చోట కెరీర్ లో గొప్పగా ఎదిగిన తర్వాత.. ఈ తరహా సాయం రాష్ట్ర ప్రభుత్వం మీకు అందించిందో.. అది ఎక్కడో ఒకచోట మన రాష్ట్రానికి కూడా కొంత కాంట్రిబ్యూషన్ ఇవ్వగలగాలని సూచించారు. ఈ ఫీజులు ఆశ్చర్యకరం అనిపించేలా ఉన్నాయని సీఎం జగన్ తెలిపారు. కార్నిగిమెలన్ యూనివర్సిటీలో రూప అనే విద్యార్థినికిరూ. 89 లక్షలు కంప్యూటర్ సైన్స్ ఫీజు చెల్లిస్తున్నామన్నరా?. సాంబశివ అనే విద్యార్థికి న్యూయార్క్ లో కంప్యూటర్ సైన్స్ 89 లక్షలు, కొలంబియా యూనివర్సిటీలో చదువుతున్న ప్రకీర్త్ కు 75.87 లక్షలు, వాషింగ్టన్ యూనివర్సిటీ సెయింట్ లూయిస్ లో శ్రేయకు 70 లక్షలు ఫీజు చెల్లిస్తున్నామని తెలిపారు. సీటు వచ్చినా కూడా అక్కడికి వెళ్లి చదవడానికి ధైర్యం సరిపోని విధంగా ఈ ఫీజులు ఉన్నాయని.. అటువంటి పరిస్థితి మార్చడానికి టాప్ కాలేజీలో సీటు వస్తే ప్రభుత్వం మీకు అన్ని రకాలుగా తోడుగా ఉంటుందన్న నమ్మకం, భరోసా కల్పిస్తూ, శాచురేషన్ పద్ధతిలో, ప్రతి ఒక్కరికీ మీరు స్ఫూర్తి అయ్యేలాపథకాన్ని అమలు చేస్తున్నామని సీఎం జగన్ తెలిపారు.ఈ 408 మందిలో ఎవరైనా కూడా వార్షికాదాయం రూ.8 లక్షల్లోపు ఉన్న ప్రతి కుటుంబానికీ సహాయ, సహకారాలు అందుతున్నాయని తెలిపారు.
ఎకనమికలీ బ్యాక్వర్డ్ సెక్షన్ నుంచి 45 శాతం ఉంటే,మిగిలిన 55 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అందరి పిల్లలు ఉన్నారని సీఎం జగన్ తెలిపారు. మన దేశంలో ఎక్కడైనా ఉత్తీర్ణత సాధించిన వాళ్లు, మన రాష్ట్రంలో ఐఏఎస్ లు కావాలనుకుంటారు. ఎవరైనా ప్రిలిమ్స్ పాస్ అయితే రూ.లక్ష ఇచ్చేట్టుగా, మెయిన్స్కు ఎలివేట్ అయితే దానికి రూ.50 వేలు.. మొత్తంగా లక్షన్నర ఇచ్చేట్టుగా పథకం తెచ్చామని సీఎం జగన్ తెలిపారు. ఈ రెండో కార్యక్రమంద్వారా 95 మంది పిల్లలు నా తమ్ముళ్లు ప్రిలిమ్స్ క్లియర్ చేసిన వాళ్లకు రూ.లక్ష ఇస్తున్నామన్నారు. 11 మంది ప్రిలిమ్స్ స్టేజ్ నుంచి ఇంటర్వ్యూ స్టేజ్ కి పోయిన వాళ్లకు రూ.50 వేలు ఇస్తున్నామని..గవర్నమెంట్ లో శాచురేషన్, ట్రాన్స్పరెన్సీ పదాలు మీ అందరి ముందు ఉంచుతున్నానని తెలి?పరు. గతంలో ఇదే విదేశీ విద్యా దీవెన గత ప్రభుత్వాలు కొద్దో గొప్పో చేయాలని ప్రారంభించినవి. ఫీజులు60, 70 లక్షలు కనపడుతున్నాయి. రూ.10 లక్షలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇలా చేస్తే ఏ ఒక్కరికీ కూడా మంచి జరగదు. అప్పులపాలయ్యే పరిస్థితి ఎప్పటికీమారదున్నారు. ఎప్పుడూ బతుకులు మారవు. ఏదో చేశాం అంటే చేశాం అన్నట్లు నడిచిన కార్యక్రమాలవి. దాదాపు 3,326 మందికి 2016-17కు సంబంధించి రూ.318 కోట్లు బకాయిలుగా వదిలేశారు.యూనివర్సిటీల ఎంపికలోనూ పారదర్శకత లేదన్నారు.

# ప్రజలకు భద్రత లేని భూహక్కు చట్టాన్ని రద్దు చేయాల్సిందే

- ప్రజా సంఘాల నాయకుల డిమాండ్
- పత్తికొండలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ




**పత్తికొండ :** రైతులకు, ప్రజలకు భద్రత లెని భూహక్కు చట్టాల్ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాల్సిందేనని సీనియర్ న్యాయవాదులు సురేష్ , మైరాముడు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కర్నూలు జిల్లా, పత్తికొండ పట్టణంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కృష్ణయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ 27/2023 ను రద్దు చేయాలని పత్తికొండ న్యాయవాదుల సంఘం, న్యాయవాదులు, వివిధ రాజకీయ ప్రజా, విద్యార్థి సంఘాలు నాయకులు చక్రాల రహదారి నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించి నాలుగు స్తంభాల దగ్గర బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం భూ హక్కు చట్టం 27/2023 తీసుకు వచ్చిందని, దీనివలన రైతులతోపాటు ప్రజలకు నష్టం కలుగుతుందన్నారు.అలాగే ఈ చట్టం వలన భూ కబ్జాదారులకు వరంగా మారుతుందని తెలిపారు. భూమల ఆన్లైన్లో ఏవైనా పొరపాట్లు ఉంటే రెవెన్యూ అధికారుల దగ్గరికి వెళితే నెలలు, సంవత్సరాలు వేచి ఉండాల్సి వస్తుందని, భూముల విషయంలో న్యాయం కోసం సివిల్ కోర్టులకు వెళ్లే అవకాశం ఉండేదని వివరించారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ హక్కు చట్టం 27/2023 చట్టం వలన జిల్లా ట్రిబనల్ కు వెళ్లాల్సి వస్తుందని, ఇక్కడ న్యాయం జరగకపోతే హైకోర్టు ట్రిబ్యునల్ కి వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలు, రైతులు హైకోర్టు ట్రిబ్యునల్ కి వెళ్లే పరిస్థితి లేదన్నారు. భూ హక్కు చట్టం రద్దు చేసేంతవరకు న్యాయవాదులు చేస్తున్న నిరసనలకు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా, విద్యార్థి సంఘాలు మద్దతు ఉంటుందని తెలిపారు. అనంతరం భూహక్కు చట్టం రద్దు చేయాలని బిజెపి, ఎమ్మార్పిఎస్, కాంగ్రెస్, లోక్ సత్తా, జనసేన నాయకులు రంజిత్, సుభాష్ చంద్ర, క్రాంతినాయుడు, ఆనందచారి, రాజశేఖర్ మాట్లాడారు. తదనంతరం ఆదోని రహదారిలో ఉన్న గోపాల్ ప్లాజా ఫంక్షన్ హాల్ దగ్గర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, డాక్టర్ సృజన లకు బుహక్కు చట్టం రద్దు చేయాలని న్యాయవాదులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు దామోదరాచారి, ప్రధాన కార్యదర్శి రంగస్వామి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఎల్లారెడ్డి, చంద్రశేఖర్ నాయుడు, సత్యనారాయణ, నాగభూషణం రెడ్డి, రమేష్ బాబు, సురేంద్ర, బాల బాషా, ప్రసాద్ బాబు, కాశి, నారాయణస్వామి, మధుబాబు, భాస్కర్, సుధా, రవి ప్రకాష్, రఘు, రవి, నాగరాజు, పవన్, క్రాంతి, టిడిపి, బిజెపి, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, జనసేన, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బ్యాంకు దోపిడి కేసును ఛేదించిన పోలీసులు

**అనంతపురం** అనంతపురం జిల్లాలో ఐడీబీఐ బ్యాంక్ వద్ద జరిగిన చోరీ ఘటనను 12 గంటల్లోనే పోలీసులు ఛేదించారు. కేసు వివరాలను ఎస్పీ అన్బురాజన్ వివరించారు. ఏటీఎం ఉద్యోగిగా పనిచేస్తున్న పోతురాజు.. డబ్బుపై కాజేయాలని భావించి తన స్నేహితులతో కలిసి బ్యాంకు నుంచి డబ్బు తీసుకొస్తున్న టైమ్లో దోపిడీ జరిగినట్లు చిత్రీకరించినట్లు పేర్కొన్నారు. తనపై దాడి చేసి డబ్బు తీసుకెళ్లారని తప్పుడు ఫిర్యాదు చేశారు. పోతురాజు సమాధానాల్లో పొంతన లేకపోవడంతో అతడిని విచారించగా.. ఈ డ్రామా బయటపడింది. మొత్తం నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 46,55,723 నగదు, రెండు మోటార్ సైకిల్స్ స్వాధీనం చేసుకున్నారు.

# గ్రీన్ ఛానల్ ద్వారా గుండె తరలింపు

**తిరుపతి** అత్యవసరంగా ఓ రోగికి గుండె మార్పిడి ఆపరేషన్ చేయాల్సి రావడంతో అత్యంత వేగంగా ఎపి ముఖ్యమంత్రి జగన్ స్పందించారు.

అఘమేఘాల మీద గ్రీన్ ఛానల్ కు ఆదేశాలు జారీ చేశారు.. నిమిషాల వ్యవధిలో శ్రీకాకుళం జిల్లాలోని రాగోలు జెమ్స్ మెడికల్ కళాశాల నుంచి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా గుండెను విశాఖ ఎయిర్ పోర్టుకు తరలించారు.. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో తిరుపతికి ఆ గుండెను కొన్ని నిమిషాల వ్యవధిలోనే చేర్చారు.రేణిగుంట విమానాశ్రయం నుంచి పద్మావతి హాస్పటల్ కు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయడంతో విమానం వచ్చిన వెంటనే ప్రత్యేక అంబులెన్స్ లో గుండెను కేవలం 11నిమిషాలలో హాస్పటల్ కు చేర్చారు? అనంతరం వైద్యులు విజయవంతంగా రోగికి గుండె మార్పిడి చేశారు.. ఇందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించిన ముఖ్యమంత్రి జగన్ కు, ఎవియేషన్ సిబ్బందికి, పోలీస్ శాఖకు రోగి బంధువులు, వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ అప్పు రూ.6.71 లక్షల కోట్లు

ఏర్పడిన తొలినాళ్లలో (2014లో) 100 రోజులకు సరిపడా బ్యాలెన్స్ ఉండేదని ప్రస్తుత పరిస్థితి పది రోజులకు తగ్గిందని చెప్పారు. విద్య వైద్య రంగాలకు సరైన నిధులు ఖర్చు చేయలేకపోయిందని అన్నారు. రోజువారి ఖర్చులకు కూడా ఆర్బీఐపై ఆధారపడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. 2014లో మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ ఇప్పుడు అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. బడ్జెటేతర రుణాలు పెరగడమే ఈ పరిస్థితికి కారణమని అన్నారు. ఇక నుంచి సహేతుకమైన పాలన అందించాలని అనుకుంటున్నామని 6 గ్యారంటీలను అమలు చేయడానికి కృత నిశ్చయంతో ఉన్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అందుకే ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేశామన్నారు.

# మార్చాల్సింది ఎమ్మెల్యేలను కాదు ముఖ్యమంత్రిని

- **తాను నడుద్దామంటే నడిచే పరిస్థితి లేదన్న జనసేనాని**
- **పాదయాత్ర వల్ల ప్రజల కష్టాలు తెలుసుకునే అవకాశం ఉంటుందని వెల్లడి**
- **లోకేశ్ కు పాదయాత్ర చేయడం ఆనందం కలిగించిందని వ్యాఖ్యలు**
- **ఐదు కోట్ల ఆంధ్రుల కోసమే టీడీపీ, జనసేన కూటమి**
- **యువగళం ముగింపు సభలో పవన్ పవర్ ఫుల్ స్పీచ్**

3వేలకు పైగా చేసిన పాదయాత్రలో ప్రజల కష్టాలు లోకేష్ తెలుసుకున్నారన్నారు. ఇది లోకేష్ గారి రోజు అటు వంటి సభలో నేను ఉండటం సబబా అని అడిగానన్నారు. అయితే లోకేష్ గారు, చంద్రబాబు ఆహ్వానం మేరకు నేను మనస్ఫూర్తిగా ఇక్కడకు వచ్చానని తెలిపారు. ఈ పాదయాత్ర జగన్ చేసిన లాంటి పాదయాత్ర కాదన్నారు. కష్టాలు తెలుసుకున్న పాదయాత్ర మాటలతో చెప్పే పాదయాత్ర కాదు చేతలతో చూపించిన పాదయాత్ర అని ప్రశంసించారు. అటువంటి పాదయాత్ర చేసిన లోకేష్ గారికి నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని నేను నడుద్దాం అంటే నన్ను నడవనిచ్చే పరిస్థితి ఉండదన్నారు. పాదయాత్ర ద్వారా చాలా మంది సాధకబాధకాలు తెలుసుకు అవకాశం ఉంటుందని నాకు అటువంటి అవకాశం లేకపోవడం కొంత బాధగా కూడా ఉందన్నారు. ఎపీ స్ఫూర్తి నేడు భారతదేశానికే చేలా కీలకమని భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయంటే పొట్టి శ్రీరాములు బలిదానం కారణమన్నారు. ఆయన స్ఫూర్తి వల్లే ఎపీ అవతరించింది. ఐ.ఎ.యస్ లు, ఐపీయస్ లు ఉమ్మడి ఎపీలోకి రావాలని తెగ కోరుకునే వారు. ఎపీ ఒక మోడల్ స్టేట్ అని, అందరూ అక్కడ పని చేయాలని బావించే వారు నేడు ఎపీకి ఎందుకు వెళ్లకూడదో చెప్పే పరిస్థితికి జగన్ తీసుకు వచ్చారన్నారు.చంద్రబాబును అన్యాయంగా జైల్లో పెట్టినప్పుడు తనకు చాలా బాధ కలిగిందన్నారు. కష్టాలు చూసిన వాడిని, దగ్గర నుంచి చిన్నప్పటి నుంచి బాధలు పడిన వాడినని గుర్తు చేశారు. ఓటమి ఎదురైతే ఎలా ఉంటుందో భరించిన వాడినన్నారు. చంద్రబాబు కుటుంబ సభ్యుల ఆవేదన, భువనేశ్వరి బాధ చూశాను నేను ఏదీ ఆశించి టీడీపీకి, చంద్రబాబుకు మద్దతు ఇవ్వలేదు జైల్లో ఆయన చూసిన తర్వాత బయటకు వచ్చి మద్దతు ప్రకటించాను సుదీర్ఘ రాజకీయ అనుభవం, జాతీయ స్థాయిలో రాజకీయాలు నడిపిన వ్యక్తి చంద్రబాబు అటువంటి వ్యక్తిని అన్యాయంగా జైలుకు పంపడం బాధ కలిగించిందన్నారు. కాంగ్రెస్ నాయకులు చేసిన తప్పులకు సోనియా గాంధీ జగన్ ను జైల్లో పెట్టించారుని ఆ కక్ష చంద్రబాబు పై చూపించడం జగన్ అవివేకానికి నిదర్శనమన్నారు. విభజన జరిగిన నాటి నుంచి హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ప్రకటించారు. ఎపీకి సరైన పంపకాలు జరగకుండా విభజన జరిగింది. అందుకే ఆనాడు నేను పోటీ నుంచి విరమించుకుని బీజేపీ, టీడీపీకి మద్దతు ఇచ్చాను. దశాబ్ద కాలం పాటు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉండాలనే ఆనాడు వారితో కలిసి నడిచానని తెలిపారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దురదృష్టవశాత్తు సమన్వయం లోపం, కారణంగా పొత్తు ముందుకు తీసుకెళ్లలేకపోయామన్నారు.ఆ ప్రభావం వల్లే 2019 లో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దశాబ్దం పాటు అనుభవం ఉన్న రాజకీయ నేత సీఎంగా ఉండాలని అనుకున్నా.. కొన్ని పరిస్థితుల వల్ల సాధ్యపడలేదన్నారు. 2024 ఎన్నికలల్లో మనం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నాం.. జగన్ ను ఇంటికి పంపిచేస్తున్నామని ధీమా వ్యక్తం చేస్తున్నామన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలను మారుస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.. 80 మందిని మారుస్తారంట అసలు మార్చాల్సింది ఎమ్మెల్యేలను కాదు, జగన్ నే ముందు మార్చాలన్నారు. అధికారంలోకి రాగానే కూల్చివేతలతో జగన్ పాలన ప్రారంభించాడు అన్యాయమని ప్రశ్నిస్తే కేసులు పెట్టి అందరినీ ఇబ్బందులు పెట్టాడు ఇలాంటి ప్రభుత్వం చూస్తానని, ఉంటుందని నేను ఊహించలేదన్నారు. జగన్ గెలవగానే. మంచి ప్రభుత్వం తో పాలన చేయండి మేము సహకరిస్తామని నేను అభినందనలు చెప్పానని కక్ష సాధింపు రాజకీయాలతోనే జగన్ అందరినీ బూతులు తిట్టించాడని విమర్శించారు. వైయస్ తో సహా అందరూ నాయకులను తిట్టారేమో కానీ బయటకు రానీ తల్లులను నీచంగా విమర్శించే సంస్కృతి జగన్ నాయకత్వంలో ఈ వైసీపీ నాయకులు అమలు చేశారన్నారు. వాలంటీర్ల వ్యవస్థ ను అడ్డం పెట్టుకుని ఒంటరి మహిళల డేటాను సేకరించేలా చేశారు నన్ను మాట్లాడమని కొంతమంది చెబితే నేను డేటాను తెప్పించుకుని చూసి ఆశ్చర్యపోయానన్నారు. కొంతమంది వాలంటీర్లు చేసే విధానాల వల్ల ఒంటరి మహిళలు, వితంతువులు చాలా అన్యాయానికి గురవుతున్నారని అన్నారు.నేను ఎప్పుడు గొంతు ఎత్తినా ఓట్లు కోసం కాదు, మార్పు కోసం పని చేస్తానన్నారు. వారాహి యాత్ర చేస్తే నాపై అనేక కువిమర్శలు చేశారువిశాఖలో పోలీసులతో అడ్డుకునేలా చేసి ఒక ఉన్నతాధికారి నాపై నీచంగా వ్యవహరించారు. అన్ని శాఖలకు పెద్ద మనిషి అయినా ఓ వ్యక్తి ఆ పోలీసు అధికారికి ఆదేశాలు ఇస్తున్నాడు. సుదీర్ఘ అనుభవం ఉన్న చంద్రబాబుకు ఇలా పరిస్థితి ఉంటే సామాన్యుల పరిస్థితి ఏంటి. మరోసారి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలు బతకలేరన్నారు. పెట్టుబడులు రావు పరిశ్రమలు ఉండవు ఎవరూ ఎపీలోకి రారు. ఇప్పటం సభలోనే వైసీపీ వ్యతిరేక ఓట్లు చీలనివ్వను అని ప్రకటించానని గుర్తు చేశారు. చిన్నపాటి సినిమా టిక్కెట్లు విషయంలో కూడా ఛీఫ్ సెక్రటరీ నుంచి ఎమ్మార్వోల వరకు వాడి వ్యవస్థలను దుర్వినియోగంచేస్తున్నారని ఈ పరిణామాలను వివరించి అమిత్ షా కే నేరుగా నా అభిప్రాయలను వివరించానన్నారు. ఎపీ భవిష్యత్ బాగుండాలంటే మనమే కొట్లాడాలి ఎవరి కోసమో ఎదురు చూడకూడదన టీడీపీ, జనసేన పొత్తు ఈ ఎన్నికలలో చాలా కీలకమైనందన్నారు. వైసీపీ వాళ్లు వస్తే కొండలు,కోనలు దోచుకుంటారని 2019 ముందు కూడా చెప్పాను అదే జరుగుతోందన్నారు. త్వరలోనే జనసేన, టీడీపీ ఉమ్మడి మ్యానిఫెస్టో ను ప్రకటిస్తామని ఉద్యోగులు, రైతులు, సామాన్య ప్రజలు, యువత, మహిళలు అందరికీ మేలు చేసేలా పాలన సాగిస్తామన్నారు. పంచాయతీల బలోపేతం, దళితులు, మత్స్యకారులు, చేనేత కార్మికులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సంఖ్యా బలం లేని బీసీ కులాలకు అండగా ఉండేలా ఎక్సైసైజ్ చేస్తున్నామని చంద్రబాబుగారు, మేము, కలిసి మాట్లాడుకుని త్వరలోనే మరో సభలో ప్రకటిస్తామన్నారు. ఇది లోకేష్ సభ కాబట్టి.. పరిమితంగానే మాట్లాడుతున్నానని ఈ మైత్రి , ఈ స్ఫూర్తి అందరం సమిష్టగా చాలా సంవత్సరాల పాటు కాపాడుకోవాలని ఆశిస్తున్నానన్నారు. హలో ఎపీ బైబై వైసీపీ అనేది ప్రజలంతా గుర్తు పెట్టుకోవాలన్నారు. టీడీపీ, జనసేన పొత్తుకు బీజేపీ అధినాయకత్వం కూడా సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆశిస్తున్నానని పవన్ స్పీచ్ ముగించారు.

# వచ్చేది టీడీపీ, జనసేన ప్రభుత్వం

అండగా ఉంటుందని, ఉద్యోగాలు కల్పిస్తుందని భరోసా కల్పించారు. రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన తెలుగుతమ్ముళ్లకు, జనసైనికులకు టీడీపీ అధినేత చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. 226 రోజులు రాష్ట్రం మొత్తం తిరిగి ప్రజల సమస్యల్ని నారా లోకేష్ అధ్యయనం చేశారన్నారు. దేశంలో పాదయాత్రలు, బస్సు యాత్రలు కొత్త కాదు, ప్రజల్ని చైతన్యం చేయడానికి నందమూరి తారకరామారావు చైతన్యయాత్ర చేశారు. కానీ పాదయాత్రలపై దండయాత్ర చేయడం తొలిసారి జగన్ పాలనలో చూశానంటూ మండిపడ్డారు. ప్రజల సమస్యల్ని తెలుసుకునేందుకు నేత పాదయాత్ర చేస్తే, చేతనైతే సహకరించాలి లేకపోతే ఇంట్లో పడుకోవాలన్నారు. యువగళం పాదయాత్ర సమయంలో టీడీపీ నేతల్ని ఇబ్బందులకు గురిచేసింది వైసీపీ ప్రభుత్వం. త్వరలో అధికారంలోకి వచ్చి వడ్డీతో సహా జగన్ కు తిరిగిస్తామన్నారు.

### లోకేష్ కు అభినందనలు

ప్రజా సమస్యలపై గళం విప్పేందుకు పాదయాత్ర చేసిన నారా లోకేష్ ను పార్టీ అధ్యక్షుడిగా చంద్రబాబు అభినందించారు. ప్రజాగళమే యువగళం అయిందని కొనియాడారు. బాలకృష్ణ, పవన్ కళ్యాణ్ లు ప్రజల కోసం చేస్తున్న పనుల్ని అభినందించారు. రాజకీయ వ్యతిరేకత ఉండాలి కానీ, వ్యక్తిగత కక్షలు ఉండకూడదని సూచించారు. విజయనగరం భోగాపురం ఎయిర్ పోర్ట్ కోసం భూములు సేకరించాం. టీడీపీ మరోసారి అధికారంలోకి వచ్చింటే 2020కే విమానాశ్రయం వచ్చేది. గత ఐదేళ్లలో వైసీపీ కేవలం కబ్జాలు చేసిందని, ప్రజలు ఇది గుర్తించాలన్నారు. జనసేన, టీడీపీ కోసం కాదు ఏపీ భావితరాల కోసం, 5 కోట్ల ప్రజల కోసం ఆలోచించాలన్నారు. మెట్రో పోయింది, విశాఖకు వచ్చే కంపెనీలు వేరే రాష్ట్రాలకు పోయే పరిస్థితి వచ్చింది. హెచ్ఎస్‌బీసీ ఐటీ కంపెనీ సైతం వెల్లిపోతే స్థితిలో ఉంది.

వైసీపీ అధికారంలోకి వచ్చాక ఉత్తరాంధ్రలో లేదు, ఇరిగేషన్ ప్రాజెక్టులు ఆగిపోయాయంటూ నిప్పులు చెరిగారు. మెడ మీద కత్తిపెట్టి ఆస్తులు బలవంతంగా రాయించుకున్నారంటే మనం ఎటుపోతున్నామని ప్రశ్నించారు.ఒకప్పుడు ఆర్థిక రాజధాని, నేడు గంజాయి రాజధానిగా మారిపోయింది. తనకెంతో ఇష్టమైన నగరం, ప్రాంతం విశాఖపట్నం అన్నారు. హుదూద్ తుఫాను వచ్చిన సమయంలో పది రోజులు ఇక్కడ ఉండి, విశాఖను మళ్లీ కొత్త నగరంగా చేశామన్నారు. విధ్వంస పాలనకు ఏపీ సీఎం నాంది పలికారు. మంచి చేయకపోయినా సరే, నాశనం చేస్తే పరిస్థితి ఎలా ఉంటుందనేది ఏపీని చూస్తే అర్థమవుతుందన్నారు. ఒక్క ఛాన్స్ పాపానికి రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లే పరిస్థితి వచ్చిందని చంద్రబాబు అన్నారు.పవన్ కళ్యాణ్ ఓ మాట చెప్పారు, ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ ఏపీని కాపాడుకోలేం అన్నారు. ఆయన మాటల్లో వంద శాతం నిజం ఉంది. వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం కలిసి పోరాడదామని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసే హక్కు ఎవరికీ లేదు. 5 ఏళ్లు కష్టపడి రోడ్డు వేశాం, కానీ గత ఐదేళ్లు ఏపీలో ఎలాంటి అభివృద్ధి చేయకపోవడంతో పాటు సర్వనాశనం చేసిన ఘనుడు జగన్ అని పేర్కొన్నారు.

# తెలంగాణ అప్పుల లెక్కలు శుద్ధ తప్పు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రం అప్పులకుప్ప అంటూ ప్రభుత్వం చేస్తున్న ప్రచారంతో తెలంగాణ భవిష్యత్‌ను ప్రమాదకరంలో పడేస్తోందని ఆరోపించారు ఎమ్మెల్యే హరీష్‌రావు. ప్రభుత్వం విడుదల చేసిన శ్వేత పత్రంపై అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ హడావుడి చూస్తుంటే ఎన్నికల టైంలో ఇచ్చిన హామీలను ఎగవేసేందుకు దారులు వెతుక్కుంటున్నట్టుగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రంపై మాజీమంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు మండిపడ్డారు. గురుశిష్యులు వండి వార్చినట్టు ఉందని ఎద్దేవా చేశారు. తయారు చేసిన వారిలో ఏపీ విశ్రాంత ఐఏఎస్ అధికారి ఉన్నారని తీవ్ర కామెంట్స్ చేశారు. అందులో పేర్కొన్న అంశాలు తప్పులని తేల్చేశారు. అప్పులను జీఎస్టీడీపీతో పోల్చేలేదని రెవెన్యూతో పోల్చడాన్ని హరీష్ తప్పుపట్టారు. తెలంగాణలో పెరిగిన అప్పులు వివరించిన ప్రభుత్వం పెరిగిన ఆస్తుల సంగతి మాత్రం పట్టించుకోలేదన్నారు. కరోనా సంవత్సరాన్ని ప్రామాణికంగా తీసుకోవడాన్ని హరీష్ తప్పుపట్టరు. గత ప్రభుత్వంపై బురద జల్లేందుకు చేస్తున్న ప్రయత్నమే తప్ప ఇంకొకటి కాదన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఆదాయంతోపాటు ఆస్తులు కూడా పెంచామని ఆ విషయాన్ని దాచి పెట్టారని ఆరోపించారు. తెలంగాణ సొంత ఆదాయం ఎలా పెరిగిందన్నది చూపలేదన్నారు. ఆరోగ్యంపై తక్కువగా ఖర్చు పెట్టామనేది తప్పుడు ప్రచారం అన్నారు. కరోనా వల్ల ఎక్కువ అప్పులు తీసుకునే వెసులుబాటు కేంద్రం కల్పించిందని తెలిపారు. కేంద్రం తీసుకున్న విధానాల వల్ల కరోనా నష్టాన్ని పూడ్చునందు వల్ల రాష్ట్రంపై భారం పడిందని వివరించారు. ఆర్థికంగా ఎన్ని సమస్యలు ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమానికి లోటు లేకుండా చూశామని పేర్కొన్నారు. కేంద్రం నిధులు అన్ని రాష్ట్రాలతో సమానంగా రావాలంటూ బీఆరఎస్ ఎంపీలు కేంద్రంతో కొట్లాడారాని గుర్తు చేశారు హరీష్‌రావు. అదే సభలో ఉన్న కాంగ్రెస్ ఎంపీలు కేంద్రాన్ని ఒక్కసారైనా దీనిపై ప్రశ్నించారా అని నిలదీశారు. మొదటి నుంచి తెలంగాణకు కేంద్రం అన్యాయం చేస్తూ వచ్చిందని పన్నుల్లో వాటా సెస్‌లను రూపంలో ఎగ్గొట్టిందని తెలిపారు. ఏపీ చెల్లించాల్సిన విద్యుత్ బకాయిలు కేంద్రం వల్లే రాలేదన్నారు. లక్షల కోట్లు కేంద్రం రాకుండా పోయాయని ఇవి వచ్చి ఉంటే కచ్చితంగా రాష్ట్రం అప్పులు తగ్గేవని వివరించారు.

## కొత్త న్యాయ చట్టాలకు

# లోక్‌సభ ఆమోదం

ప్రసంగించారు. ఇకపై మూకదాడి ఘటనల్లో దోషిగా తేలిన వారికి మరణశిక్ష విధించే నిబంధన ఈ బిల్లుల్లో ఉందని తెలిపారు. ఇక స్వాతంత్ర సమరయోధులను జైలులో పెట్టడానికి బ్రిటీష్ వారు తీసుకువచ్చిన దేశ ద్రోహ చట్టాన్ని తొలగించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్రమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ కొత్త బిల్లులు శిక్షకు బదులుగా న్యాయంపై దృష్టి సారించేలా దేశంలో నేర న్యాయ వ్యవస్థను పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని వెల్లడించారు.భారతీయ న్యాయ సంహిత బిల్లు-2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత బిల్లు-2023, భారతీయ సాక్ష్య బిల్లు-2023 లను తొలిసారిగా కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టింది. ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల సమావేశాల్లో ఆ 3 బిల్లులను ఉపసంహరించుకుని వాటిలో సవరణలు తీసుకువచ్చి మరోసారి ప్రవేశపెట్టారు. ఈ 3 కొత్త న్యాయ చట్టాలు పోలీసుల జవాబుదారీతనాన్ని బలోపేతం చేసే వ్యవస్థగా తీసుకువస్తామని అమిత్ షా లోక్‌సభలో స్పష్టం చేశారు. ఏదైనా కేసులో అరెస్ట్ అయిన వ్యక్తులు గురించి వివరాలు ఇప్పుడు ప్రతీ పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయాలని ఆ రికార్డులను నిర్వహించే బాధ్యత ఆ స్టేషన్ పోలీస్ అధికారిదే అని తెలిపారు. ఇక అక్రమ రవాణా చట్టాలను లింగ తటస్థంగా మార్చిందని చెప్పారు. 18 ఏళ్ల లోపు బాలికలపై అత్యాచారం చేస్తే కొత్త చట్టాల ప్రకారం పోక్సో చట్టానికి సమానమైన నిబంధనలు వర్తిస్తాయని అమిత్ షా వెల్లడించారు.

# తెలంగాణలో 6 కరోనా కొత్త కేసులు

బులిటెన్ విడుదల చేసింది. దీంతో తెలంగాణలో మళ్లీ కరోనా కలవరం మొదలైంది. నిన్నటి వరకు అటు తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా కొత్త కేసులు నమోదవుతున్నాయని కొత్త వేరియంట్ వ్యాప్తి జరుగుతుందని వార్తలు రాగా ఇప్పుడు ఏకంగా ఓ మృతి కూడా నమోదవటంతో జనాల్లో కలవరం మొదలైంది.కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో వైద్యశాఖ సన్నద్ధంగా ఉండాలని మంత్రి దామోదర రాజనర్సింహ సిబ్బందిని ఆదేశించారు. కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయ అన్ని రాష్ట్రాల మంత్రులతో కొవిడ్ సన్నద్ధతపై బుధవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించగా అందులో పాల్గొన్న మంత్రి.. అనంతరం రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. గురువారం రోజున అన్ని ప్రధాన ఆసుపత్రుల్లో మాక్ డ్రిల్ పూర్తి చేయాలని మంత్రి సూచించారు.ఆసుపత్రులకు అవసరమైన డీఎస్ఎంఎస్ ఐడీసీ ద్వారా తీసుకోవాలని చెప్పారు. లక్షణాలు ఉన్నవారికి వెంటనే కొవిడ్ పరీక్షలు చేయాలని స్పష్టం చేశారు. పాజిటివ్ వచ్చిన కొవిడ్ నమూనాలను విధిగా ఉప్పల్‌లోని సీడీఎఫ్‌డీకి పంపాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కొవిడ్ పరిస్థితిని వైద్యారోగ్య సిబ్బంది మంత్రికి వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం పాజిటివిటీ రేటు కేవలం 0.31 శాతంగానే ఉన్నట్టు అధికారులు తెలిపారు.

# క్రీడా అవార్డుల ప్రకటన

ఎంపికయ్యారు. సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ చంద్రశేఖర్ శెట్టికి.. ఈసారి ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డును ప్రకటించారు. ఇక అర్జున అవార్డుకు మొత్తం 26 మందిని ఎంపిక చేయగా.. అందులో టీమిండియా క్రికెటర్ మహమ్మద్ షమీ కూడా చోటు దక్కించుకున్నాడు. ఈ జాబితాలో పారా ఆర్చర్ శీతల్ దేవి పేరు కూడా ఉంది. మరోవైపు.. ఈ జాబితాలో తెలుగు తేజాలు కూడా మెరిశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టీమిండియా అంధుల క్రికెట్ కెప్టెన్ ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి.. తెలంగాణలోని నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ మహ్మద్ హుసాముద్దీన్ అర్జున అవార్డుకు ఎంపికైన వారిలో ఉన్నారు. వీరంతా త్వరలోనే రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూ చేతుల మీదుగా అవార్డులు అందుకోనున్నారు.ఈ ఏడాది చైనాలోని హాంగ్జౌ వేదికగా జరిగిన ఆసియా గేమ్స్‌లో సాత్విక్ - చిరాగ్ జోడి భారత్‌కు చారిత్రాత్మక విజయాన్ని అందించింది. మరోవైపు.. 2023 వన్డే ప్రపంచకప్‌లో మహమ్మద్ షమీ అద్భుత బౌలింగ్ ప్రదర్శన చేశాడు. ఈ వరల్డ్ కప్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు.

### వివిధ రంగాల్లో అర్జున అవార్డులు పొందిన వారు

ఆర్చరీ - ఒజాస్ ప్రవీణ్, అదితి గోపీచంద్ స్వామి
అథ్లెటిక్స్ - శ్రీ శంకర్, పారుల్ చౌదరి
బాక్సింగ్ - మహ్మద్ హుసాముద్దీన్
చెస్ - వైశాలి
ఈక్వెస్ట్రియన్ - దివ్యకృతి సింగ్
గోల్ఫ్ - దీక్షా దగర్
హాకీ - కృష్ణ బహదూర్, సుశీలా చానులు
కబడ్డీ - పవన్ కుమార్, రితూ నేగీ
ఖో ఖో - నస్రీన్
లాన్ బౌల్స్ - పింకీ
షూటింగ్ - ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్, ఈశా సింగ్
స్క్వాష్ - హరిందర్ పాల్ సింగ్ సంధూ
టేబుల్ టెన్నిస్ - అహ్యికా ముఖర్జీ
రెజ్లింగ్ - అంతిమ్ పంగల్, నరోమ్ రోషిబినా దేవి
పారా అర్చరీ - శీతల్ దేవి
అంధుల క్రికెట్ - ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి
పారా కనోయింగ్ - ప్రాచి యాదవ్
ద్రోణాచార్య అవార్డు పొందిన వారు
రెజ్లింగ్ - లలిత్ కుమార్
చెస్- ఆర్.బి. రమేశ్
పారా అథ్లెటిక్స్ - మహవీర్ ప్రసాద్ సైని
హాకీ - శివేంద్ర సింగ్
మల్లఖంబ్ - గణేష్ ప్రభాకర్
ద్రోణాచార్య అవార్డుల్లో అందించే లైఫ్ టైమ్ కేటగిరీ అవార్డులలో గోల్ఫ్ కోచ్ జస్కిత్ సింగ్ గ్రెవాల్, కబడ్డీ కోచ్ భాస్కరన్, టేబుల్ టెన్నిస్ కోచ్ జయంత కుమార్ పుషిలాల్ ఉన్నారు.
ధ్యాన్‌చంద్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్స్ అవార్డు పొందిన వారు
బ్యాడ్మింటన్ - మంజూష కన్వర్
హాకీ - వినీత్ కుమార్ శర్మ
కబడ్డీ - కవితా సెల్వరాజ్

# ఎన్నేళ్ళు కష్టపడ్డా సీఎం కావు

**- తండ్రీకొడుకులు వాడుకుంటారు - రాజగోపాల్ వ్యాఖ్యలు**

**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీలో అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల నేతల మధ్య వాదోపవాదాలు జరుగుతున్నాయి. ఓ సందర్భంలో మాజీ మంత్రి హరీశ్ కామెంట్స్ కు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. హరీశ్ రావు ఎంత బాగా పని చేసినా ఆయన్ను కేసీఆర్ సీఎం చేయరని వ్యాఖ్యానించారు. ఎన్నేళ్లయినా హరీశ్ రావు అదే స్థానంలో ఉంటారని ఎద్దేవా చేశారు. హరీశ్ రావు అసెంబ్లీలో మాట్లాడడానికి ఎన్ని గంటలు సమయం ఇచ్చినా సరిపోలేదని.. ఆయన చెప్పేవన్నీ అబద్ధాలే అని కొట్టి పారేశారు. అబద్ధాలు చెప్పడంలో హరీశ్ రావుకు మేనమామ పోలికే వచ్చిందని అన్నారు. తనకు మంత్రి పదవి ఇవ్వరని హరీశ్ రావు అన్నారని.. తనకు మంత్రి పదవి ఇవ్వాలనా వద్దా అనే సంగతి అదిష్ఠానం చూసుకుంటుందని అన్నారు. కానీ, హరీశ్ రావును తండ్రీకొడుకులు కేసీఆర్, కేటీఆర్ లు వాడుకుంటున్నారని రాజగోపాల్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు.ఈ వ్యాఖ్యలపై హరీశ్‌రావు కూడా అదే స్థాయిలో స్పందించారు. మీ పార్టీ లాగా రూ.50 కోట్లు ఇచ్చి టీపీసీసీ అధ్యక్ష పదవి కొనుక్కునే ఖర్మ తమకు పట్టలేదని ఆరోపించారు. పీసీసీ పదవిని రూ.50 కోట్లు ఇచ్చి కొనుక్కున్నారని కోమటిరెడ్డి బ్రదర్సే మాట్లాడారని.. ఆ వీడియో కూడా ఉందని హరీశ్ రావు అన్నారు. రాజగోపాల్ రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడారని.. ఆయన తన మాటలు విత్ డ్రా చేసుకుంటే తాము కూడా రెడీ అని అన్నారు. అంతేకాక హరీశ్ రావు శ్వేతపత్రంలోని పలు అంశాలను కూడా తప్పుబట్టారు. ప్రభుత్వం కేవలం వారికి అనుకూలంగా ఉండే విధంగా మాత్రమే గణాంకాలను తీసుకుందని తెలిపారు. ప్రధానంగా కరోనా కాలంలోని గణాంకాలను తీసుకుందని విమర్శించారు. 2014 - 15లో జీతాలు, పెన్షన్ల ఖర్చు రూ.17,130 కోట్లు ఉండగా.. 2021-22లో రూ.48,809 కోట్లుగా ఉందని అన్నారు. దాదాపు మూడు రెట్లు పెరిగిందని ప్రభుత్వం ప్రకటించిన శ్వేతపత్రంలో తెలిపిందని అన్నారు. గృహనిర్మాణశాఖకు సంబంధించి రూ.6,470 కోట్ల బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి. తాగునీటి కార్పొరేషన్ కు సంబంధించి రూ.20 వేల కోట్ల బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు సంబంధించి రూ.2,951 కోట్ల బకాయిలు ఉన్నాయి. రాష్ట్రంలో ఉన్న 14 ఎస్పీవీలు, సంస్థలు మొత్తం రూ.1,18,557 కోట్ల రుణాన్ని సేకరించాయని అన్నారు.

# డాక్టర్ శ్రీనివాసరావు రిలీవ్

**హైదరాబాద్ :** డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్‌గా డాక్టర్ శ్రీనివాసరావు రిలీవ్ అయ్యారు. ఆయన స్థానంలో తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ రవీంద్ర నాయక్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో.. శ్రీనివాసరావు కార్యాలయం నుండి వెళ్తుండగా కొందరు డాక్టర్లు కన్నీటి పర్యంతం అయ్యారు. ఆయనను హత్తుకుని డైరెక్టర్ కార్యాలయంలో పని చేసిన ఉద్యోగులు, సిబ్బంది ఏడ్చారు. కోవిడ్ కట్టడిలో సమర్థవంతంగా పని చేశారు అంటూ శ్రీనివాసరావుతో కన్నీటి పర్యంతమయ్యారు. కాగా.. ఆయన గుర్తుగా డాక్టర్ శ్రీనివాసరావుతో ఫొటోలు దిగేందుకు ఉద్యోగులు, డాక్టర్లు ఎగబడ్డారు.ఇదిలా ఉంటే.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీగా ఐపీఎస్, ఐఏఎస్ లకు పదోన్నతులు, బదిలీలు, స్థానచలనం చేస్తున్నారు. ఈ క్రమంలో.. శ్రీనివాసరావు స్థానంలో డాక్టర్ రవీంద్ర నాయక్ ను హెల్త్ డైరెక్టర్ గా నియమించింది. కాగా.. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌గా డాక్టర్ రమేశ్ రెడ్డి స్థానంలో త్రివేణిని నియమించింది.తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు సుదీర్ఘ కాలంగా అదే పోస్టులో ఉన్నారు. కరోనా సమయంలోనూ ఆయనే కీలకంగా విధులు నిర్వర్తించారు. అయితే ఆయనకు రాజకీయ నేతగా మారాలన్న కోరిక ఎక్కువ. ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఆయన వీర విధేయత ప్రకటించేవారు. ఓ సారి కాళ్లకు నమస్కారం చేశారు. ఆయన కొత్తగూడెం నియోజకవర్గాన్ని ఎంచుకుని తరచూ అక్కడ పర్యటించేవారు. కొత్తగూడెం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయటం కోసం గడల శ్రీనివాసరావు చివరి వరకూ ప్రయత్నించారు. కొత్తగూడెంలో పలు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారు. ఓ స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేపట్టారు. కొత్తగూడెంలో కార్యక్రమాలు పెట్టినప్పుడల్లా ఏదో ఒక వివాదానికి కేంద్ర బిందువుగా మారుతూ ఉండేవారు. గతంలో ఓ ఐఎఎస్ అధికారి కేసీఆర్ కి వీరవిధేయుడిగా మారి, ఆయన కాళ్లకు నమస్కరించారు. తర్వాత ఆయన తన పదవికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్సీ అయిపోయారు. ఇదే తరహాలో శ్రీనివాసరావు కూడా ప్రయత్నించారు. కేసీఆర్ తనకు టికెట్ ఇస్తారని చివరి వరకు ఆశలు పెట్టుకున్నారు. ఈ క్రమంలో పెద్ద ఎత్తున నియోజకవర్గంలో పర్యటనలు చేస్తూ ప్రజలకు చేరువ అయ్యే ప్రయత్నాలు చేశారు. కానీ గులాబీ అధినేత టికెట్ నిరాకరించడంతో సైలెంట్ అయ్యారు. ఈ క్రమంలో అతడి వైఖరిపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తం కాగా తాజాగా రేవంత్ రెడ్డి సర్కార్ అతడికి స్థాన చలనం కల్పించింది. ఆయన పదవికి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరుతారో లేకపోతే ప్రభు?తవం ఇచ్చిన పోస్టింగ్ లో ఉంటారో చూడాల్సి ఉంది.

# మంత్రులకు పెన్షనర్ల నేతల శుభాభినందనలు



**జగిత్యాల** రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్ర ఐటి,పరిశ్రమలు అసెంబ్లీ వ్యవహారాల శాఖల మంత్రులుగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర,జిల్లాల ప్రతినిధులు హైదరాబాద్ లో కలిసి శుభాభినందనలు తెలిపినట్లు ఆ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పెన్షనర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకు వెళ్లగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని సానుకూలంగా స్పందించారని వివరించారు.అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవనీతరావు,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కార్యదర్శి బొల్లం విజయ్ ,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్,హైదరాబాద్ అధ్యక్షుడు హెచ్.రాములు,కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కేశవ రెడ్డి,కార్యదర్శి ఎలదాసరి లింగయ్య, రాష్ట్ర,జిల్లాల ప్రతినిధులు మంత్రులను కలిసిన వారిలో ఉన్నారు.

# ఎవరిని బహిష్కరించలేదు అంతా మా సోదరులే దుబ్బాక వీడిసి చైర్మన్ శేఖర్ రెడ్డి



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ దుబ్బాక గ్రామంలో గత నాలుగు రోజుల నుంచి కుల బహిష్కరణ ఎదుర్కొంటున్నామని 40 పద్మశాలి కుటుంబాలు దర్పల్లి పోలీస్ స్టేషన్ వచ్చి వీడీసీ మీద ఫిర్యాదు చేయడం జరిగింది.బుధవారం నాడు దుబ్బాక వీడిసివారు పోలీస్ స్టేషన్కు వచ్చి మేము ఎలాంటి బహిష్కరణలు ఏ ఒక్కరి మీద చేయలేదు అంతా సామరస్యంగా ఉన్నామని వారి పెళ్లిళ్లు కార్యక్రమాలకు వెళ్ళినము దుకాణ దారులకు కూడా ఏమీ చెప్పలేదు అదంతా అబద్ధం మేము అందరం కలిసిమెలిసి ఉన్నం ఒకరిద్దరు కావాలని మాపై ధర్పల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం కరెక్ట్ కాదు పోలీసులే కాకుండా ఇంకెవరైనా వచ్చి ఎంక్వయిరీ చేసుకుని నిజ నిర్ధారణ జరిగితే మేము ఏ శిక్షకైనా రెడీగా ఉన్నామని దుబ్బాక వి డి సి చైర్మన్ శేఖర్ రెడ్డి అన్నారు.గత 40,50 సంవత్సరాల నుంచి ఆ భూమి పశువులు మేయడానికి వదులుకున్నారు అప్పట్లో కొందరి పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించారు. దాన్ని ఆధారంగా చేసుకుని ఇప్పుడు ఆ పట్టాలు కలిగిన వారు కొందరు ఆ భూమిని ఆక్రమించుకోవాలని వీడిసి మీద కక్ష కట్టి ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారు. అది మా ఇంటికి తీసుకోవడం లేదు ఊరు మీద పశువులు మేయడానికి మాత్రమే ఉంచాలని వారు వివరణ ఇచ్చారు.నిజంగా మేము తప్పు చేసినట్లయితే ఏ చర్య కైనా సిద్ధంగా ఉంటామని దుబ్బాక వీడిసి సభ్యులందరూ మీడియాతో అన్నారు.ఈ విషయమై ధర్పల్లి సీఐ ని అడగగా దుబ్బాక వీడిసి నలుగురైదుగురు మెంబర్ ల పై కేస్ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విడిసి చైర్మన్ శేఖర్ రెడ్డి, కార్యదర్శి మురళి, ప్రధాన కార్యదర్శి అర్జున్, సయ్యద్ అలీ సభ్యులు రామ్ రెడ్డి, మాణిక్యం, మైపాల్, సంతోష్, సతీష్ గౌడ్, గంగాధర్, చిన్న గంగారం, మురళి, మైపాల్, రాజ గంగారాం, డి మైపాల్, దేవదాస్, గంగాధర్, రాజ గంగారాం, దుమాల బుర్రన్న తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యక్ష రాజకీయాలలోకి కంగనారనౌత్




ప్రస్తుతం ఎందరో సినీ సెలబ్రిటీలు ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వడం సర్వ సాధారణం. ఇప్పటికే తమ సినిమాలతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న చాలా మంది స్టార్ నటి నటులు తమ పొలిటికల్ జర్నీని మొదలుపెట్టారు.చాలామంది నటి నటులు ప్రజాప్రతినిధులుగా చట్టసభలకు కూడా వెళ్లారు. మరికొందరు వివిధ పార్టీ ల్లో కొనసాగుతూ ప్రజల తరుపున తమ గొంతు వినిపిస్తున్నారు. తాజాగా ఈ గ్లామర్ ప్రపంచంలో నుంచి మరో తార తన రాజకీయ ప్రయాణాన్ని మొదలు పెట్టేందుకు రెడీ అయింది. ఇంతకీ ఆ భామ ఇంకెవరో కాదు.. బాలీవుడ్ క్వీన్ కంగనారనౌత్. ఈ భామ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ పాన్ ఇండియా స్థాయి లో ఇమేజ్ సొంతం చేసుకుంది. సామాజిక సమస్యలపై తనదైన శైలి లో స్పందించే కంగనారనౌత్ నిత్యం ఏదో ఒక కామెంట్స్ తో హాట్ టాపిక్‌గా నిలుస్తూ ఉంటుంది. అయితే కంగనా రనౌత్ ఫైనల్ గా ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వబోతుంది. ఈ విషయమై కంగనా తండ్రి అమర్‌దీప్ రనౌత్ క్లారిటీ ఇచ్చేశారు.కంగనా రనౌత్ 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తుందని అమర్‌దీప్ స్పష్టం చేశారు. కంగనా బీజేపీ పార్టీ నుంచి పోటీ చేస్తుందని, ఏ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తుందనేది పార్టీ నిర్ణయిస్తుందని తెలిపారు.. కొన్ని రోజుల క్రితం కంగనా రనౌత్ ద్వారకలోని శ్రీ కృష్ణుడి ఆలయం లో పూజలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆమెను రాజకీయాల్లోకి వస్తున్నారా..వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తారా.. అనే ప్రశ్నలు ఎదురయ్యాయి. వాటికీ స్పందిస్తూ ఆ కృష్ణ భగవానుడు ఆశీర్వదిస్తే తప్పక పోటీ చేస్తానంటూ ఆమె చెప్పుకొచ్చింది.అయితే కంగనా ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తుందనేది తెలియాల్సి వుంది.అయితే కంగనారనౌత్ హిమాచల్ ప్రదేశ్ లోని తన సొంత నియోజకవర్గం మండి నుంచి పోటీ చేస్తుందని కొన్ని వార్తలు వస్తున్నాయి.

## గుంటూరు కారం 'డెవిల్' కొత్త పాట విడుదల



మహేష్ కథానాయకుడిగా నటిస్తున్న గుంటూరు కారం. నందమూరి కల్యాణ్‌రామ్ హీరోగా నటిస్తున్న డెవిల్. కూ యాక్షన్ డోస్ పెంచుతున్నారు నటి దీపిక పదుకోన్. ణ్‌వీర్‌సింగ్‌కి అరుదైన గౌరవం దక్కింది. ప్రభాస్ సలార్ సెట్లో అడుగుపెట్టగానే అందరిలోనూ ఓ ఎనర్జీ వస్తుందని అన్నారు నటి శ్రుతిహాసన్. మహేష్ కథానాయకుడిగా నటిస్తున్న గుంటూరు కారం. ఈ లోని ఆఖరి పాటను ఈ నెల 21 నుంచి చిత్రీకరించనున్నారు. గుంటూరు కారంలో నాలుగు పాటలతో పాటు ఓ బిట్ సాంగ్ ఉంటుందని అన్నారు మేకర్స్. మాస్ యాక్షన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది గుంటూరు కారం. నందమూరి కల్యాణ్‌రామ్ హీరోగా నటిస్తున్న డెవిల్. అభిషేక్ నామా స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్నారు. ఈ నెల 29న విడుదల కానుంది ఈ . దూరమే తీరమై.. నింగి తాకే నేలని అనే గీతాన్ని లేటెస్ట్ గా విడుదల చేశారు మేకర్స్. బ్రిటిష్ హయాంలో మద్రాస్ ప్రెసిడెన్సీలో జరిగిన కథతో తెరకెక్కుతోంది డెవిల్ కూ యాక్షన్ డోస్ పెంచుతున్నారు నటి దీపిక పదుకోన్. త్వరలోనే ఓ యాక్షన్ థ్రిల్లర్ వెబ్‌సిరీస్‌లో చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వచ్చే ఏడాది షూటింగ్ ప్రారంభం కానుంది. ప్రస్తుతం ఫైటర్ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు దీపిక పదుకోన్ రణ్‌వీర్‌సింగ్‌కి అరుదైన గౌరవం దక్కింది. లండన్‌లోని మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో ఆయన విగ్రహాల్ని ఏర్పాటు చేశారు. ప్రముఖులకు విగ్రహాలుండే చోట, తనకు రెండు విగ్రహాలు ఉండటం ఆనందంగా ఉందని అన్నారు రణ్‌వీర్‌సింగ్. ప్రభాస్ సలార్ సెట్లో అడుగుపెట్టగానే అందరిలోనూ ఓ ఎనర్జీ వస్తుందని అన్నారు నటి శ్రుతిహాసన్. ప్రభాస్‌కీ, ప్రశాంత్ నీల్‌కీ మధ్య ఉన్న కామన్ పాయింట్ అదేనని చెప్పారు. ప్రభాస్‌తో తాను ఎక్కువగా మ్యూజిక్, జనరల్ నాలెడ్జ్ గురించి మాట్లాడేదాన్నని అన్నారు. ప్రభాస్ చాలా ఓపిగ్గా వింటూ, స్మైల్ ఇచ్చేవారని చెప్పారు శ్రుతిహాసన్.

# ఓటీటీలోకి వచ్చేసిన మరో మలయాళ సూపర్ హిట్ మూవీ




తెలుగు ఓటీటీ ప్రేక్షకులకు మలయాళ సినిమాల పై ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. 2018, పద్మినీ, కాసర్ గోల్డ్ మరియు కన్నూర్ స్క్వాడ్ ఇలా ఎన్నో మలయాళ సినిమాలు తెలుగు ఓటీటీ ప్రేక్షక ఆదరణ దక్కించుకున్నాయి.అయితే ప్రతివారం ఏదో ఒక మలయాళ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ కు వస్తుంటుంది.ఇక్కడి ప్రేక్షకుల కోసం తెలుగులో డబ్బింగ్ చేసి మరీ రిలీజ్ చేస్తున్నారు.తాజాగా మరొక మలయాళ మూవీ ఓటీటీలోకి రానుంది. అదే జయ జయ జయహే మూవీ ఫేమ్ బసిల్ జోసెఫ్ నటించిన 'ఫలిమీ'. ఈ ఏడాది నవంబర్ 17న థియేటర్లలో విడుదలైన ఈ మూవీ సూపర్ హిట్‌గా నిలిచింది. ముఖ్యంగా ఈ మూవీ ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఎంతగానో మెప్పించింది. థియేటర్లలో ఎంతగానో మెప్పించిన 'ఫలిమీ ' మూవీ ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్ కు వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో ఈ మూవీ స్ట్రీమింగ్ అవుతోంది. మలయాళంతో పాటు తెలుగు, తమిళ, హిందీ మరియు కన్నడ భాషల్లోనూ ఈ స్ట్రీమింగ్ కు అందుబాటులో వచ్చేసింది. నితీష్ సహదేవ్ తెరకెక్కించిన ఫలిమీ మూవీలో బసిల్ జోసెఫ్ తో పాటు జగదీశ్, మంజూ పిళ్ళై, సందీప్ ప్రదీప్, మీనరాజ్ మరియు రైనా రాధాకృష్ణ వంటి వారు ముఖ్య పాత్రలు పోషించారు. ఫలిమీ కథ విషయానికి వస్తే.. మిడిల్ క్లాస్ ఫ్యామిలీ నేపథ్యంలో తీసిన రోడ్ జర్నీ మూవీ ఇది. అనూప్ ఒక డబ్బింగ్ ఆర్టిస్ట్ గా పని చేస్తుంటాడు. ఇంట్లో ఖాళీగా ఉండే తండ్రి, ఒక ప్రింటింగ్ ప్రెస్‌లో పని చేసే తల్లి, అలాగే విదేశాలకు వెళ్లాలనుకునే తమ్ముడు మరియు కాశీకి పోవాలని ప్రయత్నాలు చేసే తాతయ్య.. ఇది అనూప్ ఫ్యామిలీ స్టోరీ. 15 మంది అమ్మాయిలను చూసిన తర్వాత అనూప్ కు పెళ్లి కుదురుతుంది. అయితే నిశ్చితార్థం రోజున జరిగిన ఒక సంఘటనతో ఆ పెళ్లి ఆగిపోతుంది. ఆ తర్వాత కుటుంబ సభ్యులందరూ కాశీ కి వెళ్లిపోతారు. మరి కాశీ ప్రయాణంలో అనూప్ కుటుంబ సభ్యులకు ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయన్నదే ఈ సినిమా కథ..



# బాలయ్య సినిమాలో మీనాక్షి చౌదరి కీ రోల్ పాత్ర


మిగిలిన సీనియర్ హీరోలతో పోలిస్తే.. బాలయ్య లకు హీరోయిన్ల సమస్య తక్కువగానే ఉంటుంది. ఎందుకంటే ఈయనకు ఆ విషయంలో పెద్దగా పట్టింపు లేదు. కొత్త వాళ్లతోనూ నటించడానికి ఓకే అంటారు. కానీ చాన్నాళ్ల తర్వాత బాలయ్యకు కూడా ఈ సమస్య వచ్చిందిప్పుడు. మరి బాబీ లో హీరోయిన్ ఎవరు..? స్టార్ వైపు వెళ్తున్నారా లేదంటే అప్‌కమింగ్ బ్యూటీకి ఓటేస్తున్నారా..? కొన్నేళ్లుగా అప్‌కమింగ్ హీరోయిన్లతోనే నటిస్తున్నారు బాలయ్య. చాలాకాలం తర్వాత భగవంత్ కేసరిలో కాజల్ లాంటి స్టార్ హీరోయిన్‌తో జోడీ కట్టారు. అయితే అగ్ర దర్శకులతో పని చేస్తున్నపుడు.. హీరోయిన్ల రేంజ్ కూడా అలాగే ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అందుకే బాబీ కోసం ముద్దుగుమ్మల వేట మొదలైంది. పైగా ఇందులో నలుగురు హీరోయిన్లు ఉంటారని తెలుస్తుంది. బాబీ మాఫియా నేపథ్యంలో నడుస్తుందని తెలుస్తుంది.

ఇందులోనూ రెండు షేడ్స్ ఉన్న పాత్రల్లో నటిస్తున్నారు బాలయ్య. ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ కోసం ఓ సీనియర్ హీరోయిన్ కావాలి. దానికోసం త్రిష, ప్రియమణిలలో ఒకర్ని ఫైనల్ చేసే ఆలోచనలో ఉన్నారు మేకర్స్. త్రిష భారీ రెమ్యునరేషన్ డిమాండ్ చేస్తుండటంతో.. ప్రియమణికి ఓటేసేలా కనిపిస్తున్నారు దర్శక నిర్మాతలు. చిరంజీవి కు కూడా భారీగానే తీసుకుంటున్నారు త్రిష. వీళ్లు కాకుండా బాలయ్య లో మరో ముగ్గురు హీరోయిన్లు నటిస్తున్నారు. అందులో ఊర్వశి రౌతెలా ఇప్పటికే కన్ఫర్మ్ అయ్యారు. కేవలం స్పెషల్ సాంగ్ కాకుండా కీలక పాత్రలోనూ నటిస్తున్నారీమె. ఇక యంగ్ బ్యూటీ మీనాక్షి చౌదరి సైతం ఓ కీ రోల్ చేస్తున్నట్లు తెలుస్తుంది. మొత్తానికి బాలయ్య లో హీరోయిన్ కన్ఫ్యూజన్ చాలానే ఉందిప్పుడు.



## రష్మిక డీప్ ఫేక్ వీడియో కేసులో నలుగురు అరెస్ట్

ఇటీవల సినీ తారల డీప్ ఫేక్ వీడియోలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్న సంగతి తెలిసిందే.. అవి సోషల్ మీడియాలో ఎంత దుమారం రేపాయో తెలిసిందే.. నిందితులు మొదట నేషనల్ క్రష్ రష్మిక మందన్నాను టార్గెట్ చేశారు. మొన్నటి వరకు ఆమెకు సంబంధించిన బ్లాక్ డ్రెస్? డీప్ ఫేక్ వీడియో నెట్టింట వీడియో చక్కర్లు కొట్టింది.. ఆ తర్వాత పలు ప్రముఖ హీరోయిన్ల వీడియోలను కూడా రిలీజ్ చేశారు.. ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది.. నిందితులను వెంటనే పట్టుకోవాలని అధికారులను ఆదేశించింది.. ఏఐ సాయంతో రష్మిక మందన్న ముఖాన్ని మార్ఫింగ్ చేసి వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ వీడియోపై రష్మికతో పాటు సినీ పరిశ్రమలోని ప్రముఖులు, పొలిటికల్ లీడర్స్ సీరియస్ అయ్యారు. రష్మిక తర్వాత అలియా భట్, కత్రీనా కైఫ్, ప్రియాంక చోప్రా స్టార్ హీరోయిన్ల డీప్ ఫేక్ వీడియోస్ సైతం వైరలయ్యాయి. అయితే ఈ వీడియోస్ అన్ని ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ సాయంతో చేసినట్లు గుర్తించారు. టెక్నాలజీ సాయంతో డీప్ ఫేక్ వీడియోస్ చేయడంపై అమితాబ్ బచ్చన్ సైతం అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటి వీడియోస్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అభిమానులు, ప్రముఖులు డిమాండ్ చేశారు.. రష్మిక డీప్ ఫేక్ వీడియో ఘటనను సీరియస్?గా తీసుకున్న పోలీసులు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలోనే తాజాగా రష్మిక డీప్ ఫేక్ వీడియో కేసులో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు ఢిల్లీ పోలీసులు. ఆ నలుగురు ఈ వీడియోను అప్‌లోడ్ చేసినట్టు గుర్తించారు.. అయితే అసలు కుట్రదారుడు కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.. ఇక సినిమాల విషయానికొస్తే.. బాలీవుడ్ యానిమల్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. ఆ సినిమా భారీ విజయాన్ని అందుకుంది.. ఇక ప్రస్తుతం తెలుగు, తమిళంలో బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో బిజీగా ఉంది. అటు లతో బిజీగా ఉంటూనే.. ఇటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది రష్మిక. ప్రస్తుతం రష్మిక పుష్ప 2, ది గర్ల్ ఫ్రెండ్ ల్లో నటిస్తుంది..




## ఓటీటీలోకి నితిన్ ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్

టాలివుడ్ యంగ్ హీరో నితిన్, సెన్సేషన్ హీరోయిన్ శ్రీలీలా నటించిన లేటెస్ట్ మూవీ ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్.. డిసెంబర్ 8వ తేదీన థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు వంక్కంతం వంశీ దర్శకత్వం వహించారు.. ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంటుందని అనుకున్న పెద్దగా జనాలను ఆకట్టుకోలేదు.. స్టార్ హీరో నితిన్ పాత్ర జనాలకు అంతగా నచ్చలేదని తెలుస్తుంది.. దాంతో అనుకున్న హిట్ ను అందుకోలేక పోయింది.. ఇక సీనియర్ హీరో రాజశేఖర్ కూడా ఈ సినిమాలో క్యామియో అప్పియరెన్స్ ఇచ్చారు. హారీస్ జైరాజ్ సంగీతం, కామెడీ వంటివి అన్నీ కు మంచి బజ్‌ను తెచ్చిపెట్టాయి. రిలీజ్‌కు ముందు విడుదలైన పాటలు, ట్రైలర్ చిత్రంపై అంచనాలు పెంచాయి. అయితే విడుదల తర్వాత మాత్రం ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేక పోయింది ఈ మూవీ.. కలెక్షన్స్ కూడా పెద్దగా రాలేదు.. ఫ్యాన్స్ కు ఈసారి కూడా నిరాశే మిగిలింది.. ఇక ఈ సినిమా థియేటర్లలో అంతగా ఆకట్టుకోలేక పోయిన ఓటీటీ లో ఆకట్టుకుంటుందేమో అని ఫ్యాన్స్ భావిస్తున్నారు.. ఈ సినిమా ఓటీటీ విషయానికొస్తే.. ఈ మూవీ ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ బయటికి వచ్చింది అనేదే ఈ న్యూస్. అకార్డింగ్ టూ ఫిల్మ్ రిపోర్ట్%ా% ఎక్స్‌ట్రా ఆర్డిరనీ మ్యాన్ ఓటీటీ హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది.

# యాదగిరిగుట్టపై నిలువు దోపిడి

- భక్తుల గోస పట్టింపు ఎవరికి
- యాదాద్రికి వచ్చే భక్తులకు నిలువు దోపిడి తప్పడం లేదా.?
- సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల జేబులు ఖాళీ
- అసౌకర్యాలతో ఇబ్బందులు ఎదుర్కుంటున్న భక్తులు
- ఆదాయమే ధ్యేయంగా ఆలయ అధికారులు, ఈఓ పాలన
- రిటైర్డ్ అధికారులతో అభివృద్ధికి అన్ని ఆటంకాలే
- దాదాపు 10 సంవత్సరాలు కావస్తున్న పదవీవదలని ఈవో

**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయం. ఈ ఆలయం పంచనారసింహ క్షేత్రంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కొలువుతీరిన దివ్య క్షేత్రమై వెలసింది. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి విశేషంగా భక్తులు స్వామివారిని దర్శించుకొని తరిస్తుంటారు. ఇలాంటి విశిష్టతలు గల శైవ క్షేత్రం తెలంగాణ రాష్ట్రంలో తిరుమలగా పేరుగాంచింది. ఈ ఆలయాని గత ప్రభుత్వం ( బిఆర్ఎస్ ) మూడు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి పునర్నిర్మించి ప్రపంచ చరిత్రలో నిలిచిపోయే ఆలయంగా తీర్చిదిద్దింది.

## భక్తుల సౌకర్యాలు అంతంత మాత్రమే..



ఇలాంటి ఆలయానికి వచ్చే భక్తులకు నిరాశే ఎదురవుతుంది. సుదూర ప్రాంతాల నుంచి యాదాద్రికి చేరుకున్న భక్తులకు ఆలయ అధికారులు ఎలాంటి సౌకర్యాలు కల్పించలేక పోవడంతో భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. యాదాద్రి కొండపైకి వెళ్ళటానికి ఒక కారు పార్కింగ్ టికెట్లు 500ల రూపాయలు కాగా కొండ కింద వాహనాల పార్కింగ్, కొబ్బరికాయల స్టాండ్, హోటల్, ఫోటో స్టూడియో, కిరాణం, కూల్ డ్రింక్, బొమ్మల దుకాణాలు కొండపైన చెప్పుల స్టాండ్, సెల్ఫోన్ భద్రత, మూత్రవిసర్జన, లగేజీ బ్యాగుల భద్రత, దీపాంతాల, వివిధ రూపాల పేర్లతో టెండర్లు వేసి ప్రయివేట్ కౌంటర్ల పేరుతో భక్తులను నిలువు దోపిడి చేస్తూ ఆదాయమే లక్ష్యంగా ఆలయ అధికారులు వ్యవహరించే తీరు చూస్తే ఒకసారి యాదాద్రి ఆలయానికి వచ్చిన తర్వాత తిరిగి రావాలంటే జేబులు నిండుగా డబ్బులు తీసుకుని రావాల్సిందే అంటున్నారు భక్తజనులు. స్వామి వారి దర్శనానికి ఉచిత దర్శనము, 150 రూపాయల టిక్కెట్టు దర్శనం ఉంటుంది. ఈ టికెట్లు క్యూ లైన్లు తిరిగి ఉచిత దర్శనం క్యూ లైన్లలో కలుస్తుంది. ఉచిత దర్శనం క్యూ లైన్లలో ఒకసారి అడుగు పెట్టిన భక్తుడు తిరిగి వెనక్కి రావడం ఉండదు, మల మూత్ర విసర్జన (టాయి లెట్స్), మంచి నీటి వసతి అసలే ఉండవు, ముఖ్యంగా ఏదైనా అత్యవసరం పరిస్థితి నెలకొని బయటకు రావడానికి ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఏర్పాటు చేయలేదు. ఎవరికైనా అస్వస్థతకు గురైతే ప్రాణం వదులుకోవడమే తప్ప రక్షించే పరిస్థితి లేకుండా నిర్మాణ శైలి ఉంది. భక్తులకు వైద్య వసతి, ఆసుపత్రి లేకపోవడంతో ఇలాంటి అనేక పరిస్థితులపై ఆలయ అధికారుల దృష్టికి వచ్చినా కానీ దేవస్థానం అధికారులలో ఏలాంటి చలనం లేకపోవడం గమనార్హం. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని భక్తులు, స్థానికులు ఫిర్యాదు చేసినా ఆలయ అధికారులు, ఈవో ఏ మాత్రం స్పందించకపోవడం పట్ల భక్తుల నుండి పలు విమర్శలు ఎదుర్కుంటున్నారు ఆలయ అధికారులు.



# రాష్ట్రంలో రోజురోజుకి పెరుగుతోన్న చలితీవ్రత

- వణికిపోతున్నజనాలు..
- రాత్రి వేళల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో చలి తీవ్రత పెరుగుతోంది. చలి కారణంగా ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా శ్వాస, గుండె సంబంధిత వ్యాధులు ఉన్న వారు చలి ప్రభావానికి లోనుకాకుండా ఉండాలంటున్నారు. చలి ఎక్కువగా ఉంటే ఇంట్లో ఉన్నా సరే స్వెట్టర్, మంకీ క్యాప్ లాంటివి ధరించాలని తెలిపారు. వృద్ధుల ఆరోగ్యంపై చలి తీవ్రత ఎక్కువగా ప్రభావం చూపే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వచ్చే జనవరి, ఫిబ్రవరి నెలల్లో చలి మరింత పెరిగే అవకాశం ఉన్నందున పలు జాగ్రత్తలు తీసుకోవాలని, శీతల వాతావరణంలో వృద్ధులు బయటకు వెళ్లకపోవడమే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. పెద్ద వయసు వారిపై చలి ఎక్కువ ప్రభావం చూపుతుంది. ఈ కాలంలో వైరల్ ఇన్ఫెక్షన్ల బారిన పడుతుంటారు. అధిక రక్తపోటు, మధుమేహం తదితర దీర్ఘకాలిక సమస్యలు ఎదుర్కొంటున్న వారికి చలి కారణంగా పలు సమస్యలు వచ్చే అవకాశం ఉందంటున్నారు. చలి కాలంలో శరీరంలోని రక్తనాళాలు సంకోచించడంతో ముప్పు పెరుగుతుంది. రక్తనాళాల్లో చిన్న చిన్న బ్లాకులు ఉంటే ప్రసరణలో అడ్డంకుల కారణంగా గుండె, మెదడుకు సరఫరా ఆగిపోయి గుండెపోటు లేదా పక్షవాతం వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు చెపుతున్నారు. ఇప్పటికే క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సీవోపీడీ), బ్రాంకైటిస్, న్యుమోనియా తదితర సమస్యలున్న వారిపై మరింత ప్రభావం చూపుతుందని డాక్టర్లు సూచిస్తున్నారు. చలికాలంలో ఎక్కువగా ఇబ్బంది పడే వారిలో వృద్ధులు, పిల్లలూ ఉంటారు. ఈ రెండు వర్గాలపై వైరల్, ఇతర ఇన్ఫెక్షన్లు దాడి చేస్తాయి. జలుబు, గొంతు నొప్పి, జ్వరం లాంటివి కనిపిస్తుంటాయి. ఈ లక్షణాలు ఎక్కువ రోజులు ఉంటే వైద్యులను సంప్రదించాలి. 60ఏళ్లు నిండిన వారు న్యుమోనియా రాకుండా వ్యాక్సిన్ తీసుకోవాలి. ఏటా చలి కాలానికి ముందే ఫ్లూ వ్యాక్సిన్ తీసుకోవాలి. పిల్లలకు క్రమం తప్పకుండా ప్రభుత్వం సూచించిన నిర్దేశిత షెడ్యూలు ప్రకారం అన్ని వ్యాక్సిన్లు ఇప్పించాలి. చలి కాలంలో చర్మం పొడిబారి దురద పుడితే గోకడం వల్ల అక్కడ పుండ్లు పడతాయి. మధుమేహం ఉన్న వారిలో ఈ పుండ్లు మరింత ఎక్కువయి అది చర్మ ఇన్ఫెక్షన్లకు దారి తీస్తుంది. ఈ కాలంలో ఇన్ఫెక్షన్లకు గురికాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలి. రోజు స్వెట్టర్, మంకీ క్యాప్ లాంటివి ధరించాలి. సమతులాహారం తీసుకోవాలి. తాజాగా వండిన వేడి ఆహారాన్ని తినాలి. సీవోపీడీ, బ్రాంకైటిస్ ఉన్నవారు పొగ తాగకూడదు. ఉదయపు నడక అలవాటున్నవారు బాగా ఎండ వచ్చాకే వెళ్లాలి. రోజూ వ్యాయామం చేయాలి.

# ఆయుష్ డైరెక్టర్ దాసరి హరిచందనకు స్థానచలనం

- ప్రజా ప్రశ్న కథనానికి స్పందించిన రేవంత్ ప్రభుత్వం
- తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల్లో అవకతవకలపై సీరియస్
- గత ప్రభుత్వం లో అవినీతి అక్రమాలు చేసిన అధికారుల పై చర్యలు తీసుకుంటారా.?
- ప్రభుత్వ అవినీతి అధికారుల్లో టెన్షన్ టెన్షన్





ప్రజాప్రశ్న

15 Dec 2023 - Page 2

తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల్లో భారీగా అవకతవకలు

**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** ప్రజా ప్రశ్న దినపత్రికల్లో ప్రచురించిన కథనానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించింది. ఆయుష్ డైరెక్టర్ హరిచందన కు స్థానచలనం చేశారు. ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల నిర్వహణలో ఖజానా కు దాదాపు కోటి రూపాయలు బూడిద పాలు చేసిందని తెలంగాణ ఫార్మసిటీ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల సంజయ్ రెడ్డి ప్రజా ప్రశ్న పాత్రికేయులకు తెలపడంతో డిసెంబర్ 15న ప్రచురించిన కథనానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించి ఆయుష్ డైరెక్టర్ దాసరి హరిచందనకు స్థాన చలనం కల్పించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారులు తప్పు ఒప్పులను చూడకుండా మంత్రులు,



ఉన్నతాధికారులు, ఏది చెప్తే అది చేసిన అధికారులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, ఎప్పుడు ఎవరికీ ఏ విధంగా ఆపదముంచుకొస్తుందో తెలవని పరిస్థితుల్లో ప్రభుత్వ ఉన్నత అధికారులు ఉన్నారు. తప్పు ఒప్పులను చూపే అధికారులే లంచాల కోసం తప్పులు చేయడం ఇప్పుడు పశ్చాత్తాప పడడం చూస్తుంటే రానున్న రోజుల్లో ప్రభుత్వ అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తక తప్పదని రేవంత్ రెడ్డి ప్రభుత్వం హెచ్చరిస్తుందని, ప్రభుత్వ అధికారులు తప్పు చేస్తే ఎవరికైనా దండన తప్పదని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని రేవంత్ రెడ్డి చెప్పగానే చెప్పారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ ప్రభుత్వంలో తప్పు చేసిన అధికారుల గుండెల్లో రైలు పరిగెడుతున్నాయని ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం ఏదైనా నియమ నిబంధనలు పాటిస్తూ తప్పు ఒప్పులను గుర్తించి అధికారులు డ్యూటీ చేయాలి లేకపోతే ప్రభుత్వాలు మారినప్పుడల్లా అవినీతి అక్రమాలు చేసే అధికారులకు బాధలు తప్పవని, తప్పు చేసిన అధికారులు తప్పించు కోకుండా ఉండలేరని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూటిగా హెచ్చ రిస్తుంది. రానున్న రో జుల్లో మరి ఎంత మంది అధికారులకు స్థానా చలనలు, సస్పెండులు, రిమూవల్ ఆఫ్ సర్వీస్ ఉంటాయో వేచి చూడాలి.

# రోడ్ కబ్జాకు అనుమతులు

- సెక్షన్ ఆఫీసర్ తుల్జాసింగ్ అవినీతి లీలలు
- కాసులిస్తే అన్నీ సాధ్యమే అంటున్న మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారులు
- అవినీతి అక్రమాలలో టాప్ గా నిలుస్తున్న మల్కాజ్గిరి సర్కిల్
- ఇన్ని అక్రమాలు చేస్తున్నా విజిలెన్స్ అధికారులు మౌనం ఎందుకు.?



**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** టిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారుల లంచాల అవతారం అంతా ఇంతా కాదు ఏకంగా కబ్జా చేసిన రోడ్డుకు కూడా అనుమతి ఇచ్చిన గొప్ప అధికారులు మన మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో డ్యూటీ చేస్తున్నారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో అక్రమ కట్టడాలకు హద్దు అదుపు లేకుండా పోతోంది, కాసులు ఇస్తే చాలు ఎంతటి అవినీతికైనా అధికారులు దిగజారటానికి సిద్ధమైపోతున్నారు. గతంలో కూడా నిర్మాణం పూర్తి కాకముందే ఆక్యుపెన్సి సర్టిఫికెట్ విడుదల చేసిన అధికారులు ఇప్పుడు ఏకంగా రోడ్డుకే ఏసరు పెట్టారు. ఇక వివరాల్లోకి వస్తే మల్కాజిగిరి నియోజకవర్గం మౌలాలి 138వ డివిజన్ లోని ఈస్ట్ మారుతీ నగర్ సర్వే నెంబర్ 351, 354/1 లో కబ్జాదారుల ఏకంగా రోడ్ కే ఎసరు పెట్టేసారు. ఈ కబ్జా వెనక టౌన్ ప్లానింగ్ అధికారుల హస్తం ఉందని స్థానికులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు ఆరోపిస్తున్నారు. గతంలో రోడ్ డిమార్కెషన్ కోసం కాలనీ సభ్యులు అర్జీ పెట్టుకున్నా కూడా అధికారులు పట్టించుకోలేదు. పెట్టుకున్న అర్జీపై అధికారుల వెంట పడగా ఎట్టకేలకు మార్చ్ 2023లో అధికారులు వచ్చి చూసి వెళ్లారు కానీ ఇప్పటి వరకు రిపోర్ట్ మాత్రం కాలనీ సభ్యులకు ఇవ్వకపోగా రెండు నెలల క్రితం ఏకంగా ఒక ప్లాట్ వారికి పెర్మిషన్ కూడా ఇచ్చేసారు . ఒక వైపు కాలనీ వాసులు రోడ్ కాపాడాలని వినతి పత్రం ఇచ్చినా కూడా పట్టించుకోని అధికారులు , ఇంటి నిర్మాణం కోసం రోడ్ ఆక్రమించిన వ్యక్తికి పెర్మిషన్ ఇచ్చారు అంటే మల్కాజిగిరి సర్కిల్ అధికారుల లంచాల అవతారం ఎంత ఉందో తెలుతూనే ఉంది. మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమాలు ఎంతలా ఉన్నాయంటే , కట్టిన భవనాలకు అనుమతులు ఇవ్వడం, నిర్మాణం ఉండగానే కొత్త అనుమతి ఇవ్వడం , వక్ఫ్ భూములలో అనుమతుకు ఇవ్వడం , ప్రభుత్వ భూములలో అనుమతులు ఇవ్వడం , ఎఫ్ టీ ఎల్ లో నకిలీ పాత అనుమతులు పెట్టి మరీ కొత్త అనుమతులు ఇవ్వడమే మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారుల ప్రత్యేకత , ఇవ్వన్నీ కూడా ముడుపులు తీసికుని మరీ అందిస్తారు. ముడుపులు ఇవ్వకపోతే మాత్రం మీ ఫైల్ రిజెక్ట్ చేసేస్తారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అధికారులపై చర్యలు తీసుకునే వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం కావడంతో అధికారులు గద్దలు లాగా ప్రజలను పొడుసుకుని తినడం కారణంగా ప్రభుత్వమే కూలిపోయింది. ఇప్పుడు నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి అక్రమ అధికారులపై ఏ రకంగా



వ్యవహరిస్తుందో చూడాల్సి ఉంది. ఈ అక్రమ అనుమతి కథనం గురించి పూర్తి వివరాలతో మీ ముందుకు త్వరలో..

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588